వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

VOICE OF PRAJALU

తెలుగు దినపత్రిక

www.Voicetodaynews.com

https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, మార్చి 17, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అమెరికాలో గుండెపోటుతో వరంగల్ వాసి మృతి



ఉన్నత చదువులు చదివి, అమెరికాలో స్థిరపడ్డ ఓ తెలుగు యువ ఇంజినీర్ హఠాన్మరణం చెందాడు. వరంగల్‌కు చెందిన తాడిపత్రి రాకేశ్ (40) వర్జీనియా రాష్ట్రంలో గుండెపోటుతో మరణించాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం ఈ విషాదం చోటుచేసుకుంది. కాగా, రాకేశ్ వరంగల్‌లోని ప్రముఖ వ్యాపారవేత్త జితేందర్ కుమారుడు. గత పదేళ్లుగా అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా రాణిస్తూ అక్కడే స్థిరపడ్డాడు. 2014లో కరీంనగర్‌కు చెందిన తేజస్వినితో అతడికి వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ఈ కుటుంబం వర్జీనియాలో నివాసముంటోంది. ఎంతో భవిష్యత్తు ఉన్న రాకేశ్ చిన్న వయసులోనే గుండెపోటుతో కన్నుమూయడం అతడి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.



### పశ్చిమాసియాలో చమురు కేంద్రాలపై

# వరుస డ్రోన్ దాడులు

**దుబాయి ఎయిర్‌పోర్టు సమీపంలో ట్యాంకర్‌కు నిప్పు**

- యూఏఈ, సౌదీ, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు
- భారీగా డ్రోన్లు పంపిన ఇరాన్ ఆరోపణలు
- సౌదీపై దాడిలో 35 డ్రోన్లను అడ్డుకున్నామని ప్రకటన
- టెహ్రాన్‌లో పేలుళ్లు.. ప్రతిదాడులు కొనసాగుతున్నట్లు సమాచారం
- లెబనాన్‌లో ఇజ్రాయెల్ బాంబుదాడులు
- వేలాది ప్రజలు ఇళ్లను వదిలి వెళ్లిపోతున్న పరిస్థితి

దుబాయి, టెల్‌అవీవ్, మార్చి 16: పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. చమురు కేంద్రాలు, సైనిక స్థావరాలు లక్ష్యంగా వరుస డ్రోన్, క్షిపణి దాడులు కొనసాగుతున్నాయి. దీంతో ప్రాంతంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ప్రపంచంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ కవికి జాతీయ గౌరవం

నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

'అనిమేష' కవితా సంపుటికి ప్రతిష్టాత్మక పురస్కారం




### ఇకపై ఈ త్యాగమూర్తి విగ్రహం

## 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'గా నిలుస్తుంది: సీఎం చంద్రబాబు

తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో నవ్యాంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో నిర్మించి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణమైన పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా, ఆయన 58 రోజుల నిరాహారదీక్షకు గుర్తుగా అమరావతిలోని శాఖమూరు పార్కులో ఏర్పాటు చేసిన 58 అడుగుల భారీ విగ్రహాన్ని చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఈ విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' (త్యాగనిరతికి ప్రతీక) అని నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, నారాయణ, సవిత, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. స్ఫూర్తికి మారుపేరు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. "అమెరికాలో స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, గుజరాత్‌లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉన్నాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మనందరి కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి గుర్తుగా 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఉంది. ఆయన ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు, తెలుగు ప్రజలందరి వాడు. ఆయన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. తపాలా శాఖ రూపొందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్‌ను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గత ఐదేళ్ల పాలనలో రాజధాని అమరావతిని విధ్వంసం చేసిన తీరుపై చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# అభివృద్ధి దిశగా తెలంగాణ



- 'తెలంగాణ రైజింగ్2047'తో భవిష్యత్‌కు బలమైన పునాది
- ప్రపంచస్థాయి రాష్ట్రంగా తెలంగాణకు లక్ష్యం
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం
- సమగ్రాభివృద్ధికి వికేంద్రీకృత వ్యూహం
- క్యూర్, ప్యూర్, రేర్ మోడల్‌తో అభివృద్ధి ప్రణాళిక
- భారీ పెట్టుబడులతో ఆర్థిక వృద్ధికి ఊతం
- రైతు సంక్షేమం, సంక్షేమ పథకాలపై దృష్టి
- ఐటీ, పరిశ్రమలతో తెలంగాణ గ్లోబల్ హబ్‌గా మారే దిశ
- ప్రజల భాగస్వామ్యంతో భవిష్యత్ తెలంగాణ నిర్మాణం

హైదరాబాద్, మార్చి 17: తెలంగాణను దేశంలోనే కాక ప్రపంచంలోనూ అభివృద్ధి చెందిన ప్రాంతంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగుతోందని గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభ సందర్భంగా సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేసేందుకు పలు సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

**'తెలంగాణ రైజింగ్2047' విజన్**

రాష్ట్ర అభివృద్ధిని దీర్ఘకాలికంగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించిందని గవర్నర్ పేర్కొన్నారు. 'వికసిత్ భారత్2047' దిశగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.

**ఆర్థిక వ్యవస్థలో వృద్ధి**

202526 నాటికి తెలంగాణ స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని గవర్నర్ వెల్లడించారు. దేశ జీడీపీలో రాష్ట్ర వాటా 4.99 శాతంగా ఉందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కి పెరిగిందని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని కూడా ప్రభుత్వం నియంత్రణలో ఉంచిందని తెలిపారు.

**సమగ్రాభివృద్ధికి కొత్త వ్యూహం**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమతుల్యంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్), ప్యూర్ (పెరీ అర్బన్ రీజియన్), రేర్ (రూరల్ అగ్రి రీజియన్) మోడల్‌ను అమలు చేస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్‌కే పరిమితమైన అభివృద్ధి విధానాన్ని మార్చి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాలు**

రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను పునర్వ్యవస్థీకరించినట్లు గవర్నర్ చెప్పారు. సైబరాబాద్, మల్కాజిగిరి, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లుగా విభజించడం ద్వారా పరిపాలనను ప్రజలకు చేరువ చేయాలని ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



## నీటి వివాదంపై మౌనం ఎందుకు?

రేవంత్‌రెడ్డిని ప్రశ్నించిన హరీష్

నీటి హక్కుల విషయంలో తెలంగాణకు అన్యాయం

గోదావరి జలాలపై ఏపీ కన్ను పడిందని వ్యాఖ్య



## ప్రత్యూష కేసులో కీలక మలుపు

నాంపల్లి కోర్టులో లొంగిపోయిన సిద్ధార్థరెడ్డి

అమెరికా నుంచి వచ్చి కోర్టులో సరెండర్

# భవిష్యత్ ప్రణాళికలపై దృష్టిపెట్టాలి

**గత ప్రభుత్వంపై చర్చల కాలం ముగిసిందన్న సీఎం**

- ఇప్పటి రోడ్‌మ్యాపే ఎన్నికల అజెండా.. హాజరుపై ఎమ్మెల్యేలకు హెచ్చరిక
- ప్రతిపక్ష విమర్శలకు సిద్ధంగా ఉండాలన్న సూచన
- సమావేశాలకు గైర్హాజరు సభ్యులపై అసంతృప్తి.. సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్



హైదరాబాద్, మార్చి 16: రాష్ట్రంలో గత ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించే స మయం దాటిపోయిందని, ఇకపై భవి ష్యత్ ప్రణాళికలపై దృష్టి పెట్టాల్సిన అ వసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రూపొందించే రోడ్‌మ్యాప్‌నే వచ్చే ఎన్నికల అజెండాగా ప్రజల ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సోమవారం కమిటీ హాల్లో సీఎం అధ్య క్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మ హేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. సభ్యు ల హాజరు తక్కువగా ఉండడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పదవిని సాధించడానికి పార్టీ కార్య కర్తలు, నాయకులు, ప్రజలు ఎంతో కష్టపడతారని సీఎం గుర్తుచేశారు. అ లాంటి పదవికి న్యాయం చేయాలంటే

(మిగతా 2వ పేజీలో)



### రాజ్యసభలో ఎల్‌పీజీపై

## మాటల యుద్ధం

- అధికారవిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం
- గ్యాస్ కొరతకు కేంద్రం బాధ్యత అన్న ఖర్గే
- సంక్షోభంలోనూ రాజకీయం చేస్తోందని నడ్డా విమర్శ
- పశ్చిమాసియా స్థితులపై ముందస్తు చర్యలేమీ లేవన్న ఆరోపణ
- చిన్న వ్యాపారాలు, హోటళ్లపై ప్రభావం
- బుకింగ్ నిరీక్షణ సమయం పెంపుపై ఆందోళన
- కాంగ్రెస్ ఆరోపణలను తిప్పికొట్టిన కేంద్రం
- జీరో అవర్‌లో హాట్‌టాపిక్‌గా మారిన అంశం

న్యూఢిల్లీ, మార్చి 16: దేశంలో వంటగ్యాస్ (ఎల్‌పీజీ) కొరత అంశం రాజ్యసభలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. గ్యాస్ కొరతకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల లోపమే కారణమని

(మిగతా 2వ పేజీలో)

# పట్టణ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

- 'క్యూర్' పరిధిలో భారీ గృహ నిర్మాణానికి సిద్ధం.. 4 జిల్లాల్లో స్థలాల గుర్తింపుకు ఆదేశాలు
- పేదలకు జీవనోపాధి ఇబ్బంది లేకుండా ప్రణాళిక. డబుల్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత
- ఖాళీగా ఉన్న ఇళ్లపై కఠిన చర్యలు.. మే 1 నుంచి ఇళ్ల వినియోగంపై ప్రత్యేక తనిఖీలు
- 22 వేల ఇళ్లకు కరెంటు మీటర్ల ఏర్పాటు.. వసతుల కల్పనకు జీహెచ్ఎంసీ సహకారం

హైదరాబాద్, మార్చి 16: కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో నివసించే పేదలకు జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా అనువైన స్థలాలను గుర్తించాలని అధికారులకు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. సోమవారం మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిస్థితిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇళ్ల కేటాయింపులో



పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు ఇవ్వాలని అధికారులకు

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

మంగళవారం, మార్చి 17, 2026

# అభివృద్ధి దిశగా తెలంగాణ

నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నుంచి అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

### మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు

హైదరాబాద్‌లో మూసీ నదిని పునరుద్ధరించేందుకు 55 కిలోమీటర్ల మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. గోదావరి నీటిని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలకు అనుసంధానం చేయడం ద్వారా నగరానికి తాగునీటి సరఫరా పెంచనున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని గ్లోబల్ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని గవర్నర్ అన్నారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని చెప్పారు. బయో ఏషియా సదస్సులో కూడా సుమారు రూ.1,700 కోట్ల పెట్టుబడులు సాధించినట్లు వెల్లడించారు.

### రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి వ్యవసాయాన్ని బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.8,744 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసినట్లు కూడా చెప్పారు.

### సంక్షేమ పథకాల అమలు

రాష్ట్రంలో 3.38 కోట్ల మందికి ఆహార భద్రతను కల్పిస్తున్నామని గవర్నర్ తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ.500కే ఎల్‌పీజీ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయని గవర్నర్ చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 9.39 లక్షల మంది యువత ఐటీ రంగంలో



పనిచేస్తున్నారని తెలిపారు. టూరిజం పాలసీ2025 ద్వారా సుమారు మూడు లక్షల ఉద్యోగాలు సృష్టించనున్నట్లు వెల్లడించారు.

### చారిత్రక మార్పు దశలో తెలంగాణ

రాష్ట్రం ఒక కీలక మార్పు దశలో ఉందని గవర్నర్ పేర్కొన్నారు. ఈ బడ్జెట్ కేవలం ఆర్థిక కేటాయింపులకే పరిమితం కాకుండా భవిష్యత్ తెలంగాణకు మార్గదర్శకంగా ఉంటుందని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో సమగ్రాభివృద్ధి సాధించి తెలంగాణను ప్రపంచస్థాయి రాష్ట్రంగా నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# నీటి వివాదంపై సీఎం మౌనం ఎందుకు?

**రేవంత్‌రెడ్డిని ప్రశ్నించిన హరీష్‌రావు**

**నీటి హక్కుల విషయంలో తెలంగాణకు అన్యాయం అన్న ఆరోపణ**

**కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌పై విమర్శలు**

**గోదావరి జలాలపై ఏపీ కన్ను పడిందని వ్యాఖ్య**

**కృష్ణా జలాల పంపిణీలో కేసీఆర్ పాత్రను ప్రస్తావన**

**ఇరిగేషన్ అధికారుల సమావేశంపై అనుమానాలు**

**ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్**



హైదరాబాద్, మార్చి 16: నీటి హక్కుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో మాట్లాడిన హరీష్‌రావు, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తాను ఈ అంశాన్ని ప్రస్తావించిన తర్వాతే ప్రభుత్వం లేఖలు విడుదల చేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటి హక్కుల కోసం మాజీ సీఎం కేసీఆర్ నిరంతరం పోరాడారని హరీష్‌రావు గుర్తుచేశారు. కృష్ణా నదీ జలాల పునర్విభజనను సాధించడంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. గోదావరి నదిలో తెలంగాణకు 968 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 531 టీఎంసీలు కేటాయించబడినట్లు పేర్కొన్నారు.

### గోదావరి జలాలపై వివాదం

గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ కన్ను పడిందని హరీష్‌రావు ఆరోపించారు. ఈ ఏడాది జనవరి 30న ఢిల్లీలో రెండు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులతో సమావేశం జరిగినట్లు తెలిపారు. ఆ సమావేశానికి వెళ్లిన తెలంగాణ అధికారులు సరైన విధంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని హరీష్‌రావు విమర్శించారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) గోదావరి జలాలకు స్పష్టమైన కేటాయింపులు లేవని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బలంగా స్పందించడం లేదని హరీష్‌రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాజ్యసభలో ఎల్‌పీజీపై మాటల యుద్ధం

రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తిన ఖర్గే, పశ్చిమా సియాలో నెలకొన్న సంక్షోభం ప్రభావాన్ని ముందుగానే అంచనా వేయడంలో కేంద్రం విఫలమైందని అన్నారు. సరైన ప్రణాళికతో ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే వంటగ్యాస్ కొరత సమస్య తలెత్తేది కాదని పేర్కొన్నారు. ఈ పరిస్థితి దేశంలోని అనేక రంగాలపై ప్రభావం చూపుతోందని, చిన్న వ్యాపారులు, హోటల్ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్యాస్ కొరత కారణంగా అనేక ప్రాంతాల్లో సామూహిక వంట కార్యక్రమాలు కూడా దెబ్బతిన్నాయని ఖర్గే అన్నారు. అయోధ్యలో భక్తులకు అందించే అన్నప్రసాదం 'రామ్ రసోయి' కార్యక్రమాలపైనా ప్రభావం పడిందని తెలిపారు.

### బుకింగ్‌పై పెరిగిన నిరీక్షణ

ఎల్‌పీజీ సిలిండర్ల బుకింగ్‌కు నిరీక్షణ సమయాన్ని పెంచడం వల్ల ప్రజల్లో ఆందోళన పెరిగిందని ఖర్గే విమర్శించారు. దీంతో ప్యానిక్ బుకింగ్ పెరిగి సమస్య మరింత తీవ్రంగా మారిందని పేర్కొన్నారు. ఖర్గే వ్యాఖ్యలను కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్రంగా ఖండించారు. సంక్షోభ సమయంలోనూ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొడుతోందని విమర్శించారు. పశ్చిమాసియా సంక్షోభానికి భారత్‌కు సంబంధం లేదని, ప్రభుత్వం పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొంటోందని చెప్పారు.

### కాంగ్రెస్ నేతపై ఆరోపణ

గ్యాస్ సిలిండర్లను బ్లాక్ చేస్తూ ఓ కాంగ్రెస్ నాయకుడు పట్టుబడ్డారని నడ్డా ఆరోపించారు. ప్రజలకు అండగా నిలవాల్సిన సమయంలో కాంగ్రెస్ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి ఇప్పటికే లోక్‌సభలో చమురు, వంటగ్యాస్ అంశాలపై విపులంగా వివరణ ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తెలిపారు. అయితే ఆ వివరణను కాంగ్రెస్ సభ్యులు వినిపించుకోలేదని విమర్శించారు.



# పశ్చిమాసియాలో చమురు కేంద్రాలపై వరుస డ్రోన్ దాడులు


దుబాయి అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని ఇంధన ట్యాంకర్‌పై సోమవారం ఉదయం డ్రోన్ దాడి జరిగింది. ఈ ఘటనలో భారీ మంటలు చెలరేగడంతో కొంతసేపు విమాన సర్వీసులను నిలిపివేశారు. అనంతరం పరిస్థితి అదుపులోకి రావడంతో సేవలను పునరుద్ధరించారు. యూఏఈలోని ఫుజైరా ప్రాంతంలోని చమురు కేంద్రంపై కూడా డ్రోన్ దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడిలో ఒక వాహనం ధ్వంసమై, ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. సౌదీ అరేబియాలోని తూర్పు ప్రాంత చమురు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ భారీగా డ్రోన్లను ప్రయోగించినట్లు ఆ దేశం వెల్లడించింది. వెల్లువలా వచ్చిన డ్రోన్లలో 35ను తాము అడ్డుకున్నామని సౌదీ అధికారులు తెలిపారు.

### ఇజ్రాయెల్‌ఇరాన్ ప్రతిదాడులు

ఇరాన్ డ్రోన్లు తమ భూభాగం వైపునకు కూడా వచ్చాయని ఇజ్రాయెల్ వెల్లడించింది. తాము కూడా ఇరాన్‌పై ప్రతిదాడులు కొనసాగిస్తున్నామని పేర్కొంది. టెహ్రాన్‌లో పలు ప్రాంతాల్లో పేలుళ్లు జరిగినట్లు సమాచారం. ఇరాన్‌లోని చబ్బహార్ స్వేచ్ఛా వాణిజ్య మండలి సమీపంలోని సైనిక కేంద్రాలపై అమెరికా యుద్ధవిమానాలు దాడులు జరిపినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. హిందూ మహాసముద్రానికి నేరుగా చేరుకునే మార్గం ఉండటం వల్ల చబ్బహార్ పోర్టు వ్యూహాత్మకంగా కీలకంగా భావిస్తున్నారు.

### లెబనాన్‌లో కొనసాగుతున్న బాంబుదాడులు

ఇజ్రాయెల్ సైన్యం సోమవారం కూడా లెబనాన్‌పై దాడులు



కొనసాగించింది. రాజధాని బీరూట్‌తో పాటు దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో బాంబులు కురిపించింది. ఇవి ఇరాన్‌కు మద్దతు ఉన్న హిజ్బుల్లా మిలిటెంట్ గ్రూప్ స్థావరాలేనని ఇజ్రాయెల్ తెలిపింది. దాడుల భయంతో లెబనాన్‌లోని అనేక ప్రాంతాల ప్రజలు ఇళ్లను వదిలి వెళ్లిపోతున్నారు. గత రెండు వారాల్లో దాదాపు 8 లక్షల మంది తమ నివాసాలను ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు సమాచారం.

# భవిష్యత్ ప్రణాళికలపై దృష్టిపెట్టాలి

సభ్యులు శాసనసభకు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. సంతకం పెట్టి వెళ్లిపోవడం సరైంది కాదని, సభలో కూర్చొని చర్చల్లో పాల్గొనాలని సూచించారు. ప్రతిపక్షం అసెంబ్లీ సమావేశాల కోసం తీవ్రంగా సిద్ధమవుతోందని సీఎం పేర్కొన్నారు. వారు లేవనెత్తే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు సభ్యులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఎవరికి ఏ అంశంపై అవగాహన ఉందో ఆ విషయాలపైనే చర్చలో పాల్గొనాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు మీడియాతో వ్యక్తిగతంగా చిట్‌చాట్‌లు చేయకుండా జాగ్రత్తపడాలని సీఎం సూచించారు. పార్టీ, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మాత్రమే స్పందించాలని స్పష్టం చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత నష్టం ఉండదని, అది మొత్తం వ్యవస్థకు నష్టం కలిగిస్తుందని ఆయన అన్నారు. సభ్యుల పనితీరును పార్టీ నాయకత్వం గమనిస్తోందని సీఎం హెచ్చరించారు. భవిష్యత్తులో బీ ఫాంలు ఇచ్చేటప్పుడు ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే మూడో బడ్జెట్‌లో భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు ప్రాధాన్యం ఉంటుందని సీఎం చెప్పారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ఆరు గ్యారెంటీలపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి వెళ్లి వివరాలతో ఖండించాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సభ్యులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు.

# పట్టణ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పొంది వాటిని అద్దెకు ఇస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అలాగే ఏళ్ల తరబడి తాళాలు వేసి ఖాళీగా ఉంచిన ఇళ్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. స్పందించని లబ్ధిదారుల ఇళ్లను రద్దు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని తెలిపారు. ఇళ్లలో నివాసం ఉండని లబ్ధిదారులపై మే 1 నుంచి పరిశీలనలు ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. నోటీసులకు స్పందించిన వారు ప్రభుత్వం ఇచ్చిన ఇంట్లోనే నివసిస్తామని బాండు పేపర్‌పై హామీ ఇవ్వాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు అంగీకరిస్తూ 'అండర్‌టేకింగ్' కూడా తీసుకోవాలని అధికారులకు సూచించారు. నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న కాలనీల్లో విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని మంత్రి తెలిపారు. ఈ పనుల్లో జీహెచ్‌ఎంసీ సహకారం తీసుకోవాలని సూచించారు. 22 వేల ఇళ్లకు కరెంటు మీటర్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### అసంపూర్తి నిర్మాణాలపై దృష్టి

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ టవర్ల నిర్మాణం పూర్తయ్యే వరకు పనులు ఆగకుండా కొనసాగించాలని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే పూర్తయిన ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని సూచించారు. కాలనీల్లో నిర్మించిన వాణిజ్య సముదాయాలను వేలం విధానంలో విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని సంబంధిత సొసైటీ లేదా ప్రభుత్వ పేరిట సంయుక్త ఖాతాలో జమ చేయాలని మంత్రి సూచించారు.

# తెలంగాణ కవికి జాతీయ గౌరవం

**నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు**

**'అనిమేష' కవితా సంపుటికి ప్రతిష్టాత్మక పురస్కారం**

హైదరాబాద్, మార్చి 16: ప్రముఖ తెలంగాణ కవి, రచయిత డాక్టర్ నందిని సిధారెడ్డికి ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. 2026 సంవత్సరానికి గాను ఆయన రచించిన 'అనిమేష' కవితా సంపుటికి ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సాహిత్య, సాంస్కృతిక వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. 'అనిమేష' కవితా సంపుటిలో కరోనా మహమ్మారి సమయంలో సమాజంలో ఏర్పడిన పరిస్థితులు, మానవ సంబంధాల లోతులు, సామాజిక వాస్తవాలను కవి సున్నితంగా ఆవిష్కరించారు. ఆధునిక వచన కవిత్వంలో ఈ సంపుటి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కింద రూ.1 లక్ష నగదు బహుమతి, తామ్రపత్రం, శాలువాను అందజేస్తారు. సిధారెడ్డికి ఈ ప్రతిష్టాత్మక అవార్డు రావడం తెలంగాణకు గర్వకారణమని బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఆయన ట్విట్టర్ ద్వారా సిధారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. మెదక్ జిల్లా బందారం గ్రామంలో 1955లో జన్మించిన నందిని సిధారెడ్డి సాహిత్య రంగంలో విశిష్ట కృషి చేశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ పూర్తి చేసిన ఆయన, ఆధునిక తెలుగు కవిత్వంపై ఎం.ఫిల్, పీహెచ్‌డీ పట్టాలు పొందారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ సాహిత్య అకాడమీకి తొలి చైర్మన్‌గా పనిచేసి సాహిత్య అభివృద్ధికి కృషి చేశారు. తెలంగాణ సాంస్కృతిక చైతన్యాన్ని సాహిత్యం ద్వారా జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర విశేషమని పలువురు అభిప్రాయపడ్డారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సిధారెడ్డికి అభినందనలు తెలిపారు. 'అనిమేష' కవితా సంపుటి ఆధునిక వచన కవిత్వంలో ఒక అద్భుత సృష్టి అని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో సిధారెడ్డి తన అక్షరాలను ఆయుధంగా మలచి ప్రజల్లో చైతన్యం నింపారని మంత్రి పేర్కొన్నారు. ఆయన సాహిత్య కృషి తెలంగాణ సాంస్కృతిక పునర్వైభవానికి దోహదపడిందని తెలిపారు.

# ప్రత్యూష కేసులో కీలక మలుపు

**నాంపల్లి కోర్టులో లొంగిపోయిన సిద్ధార్థరెడ్డి**

**అమెరికా నుంచి వచ్చి కోర్టులో సరెండర్**

హైదరాబాద్, మార్చి 16: తెలుగు సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాల క్రితం సంచలనం సృష్టించిన సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు గుడిపల్లి సిద్ధార్థరెడ్డి సోమవారం నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు. అమెరికా నుంచి వచ్చిన ఆయన కోర్టు ముందు హాజరై సరెండర్ అయ్యాడు. ఈ కేసులో సిద్ధార్థరెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించింది. హైకోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షను సుప్రీంకోర్టు సమర్థిస్తూ నాలుగు వారాల్లో పోలీసుల ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయన కోర్టులో హాజరై లొంగిపోయారు. 2002 ఫిబ్రవరి 23న సినీ నటి ప్రత్యూష మృతి తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం రేపింది. కూల్‌డ్రింక్‌లో పురుగుమందు కలిపి తాగిన ఘటనలో ఆమె తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరుసటి రోజు మరణించింది. అదే సమయంలో విషం తీసుకున్న సిద్ధార్థరెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ప్రత్యూష ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో సిద్ధార్థరెడ్డితో ప్రేమలో పడింది. ఆమె హీరోయిన్‌గా సినీ రంగంలో రాణిస్తున్న కాలంలో సిద్ధార్థరెడ్డి ఇంజనీరింగ్ చదువుతున్నాడు. తర్వాత వారి మధ్య విభేదాలు తలెత్తినట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై సీబీఐ విచారణ జరిపి సిద్ధార్థరెడ్డిపై భారతీయ శిక్షాస్మృతిలోని 306 (ఆత్మహత్యకు ప్రేరేపణ), 309 (ఆత్మహత్యాయత్నం) సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. అనంతరం ఆయనపై ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2004లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు సిద్ధార్థరెడ్డికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. అయితే ఆయన అప్పీల్‌పై 2011లో హైకోర్టు శిక్షను రెండేళ్లకు తగ్గించింది. ఇటీవల సుప్రీంకోర్టు కూడా అదే శిక్షను సమర్థిస్తూ తుది తీర్పు ఇచ్చింది.సుమారు రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రత్యూష మృతి కేసు ఇప్పుడు తుది దశకు చేరుకుంది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత నిందితుడు కోర్టులో లొంగిపోవడంతో కేసు మరో కీలక మలుపు తిరిగింది.

# లీప్ స్పేస్‌పై గీతంలో శిక్షణ

## ప్రధాన వక్తగా పాల్గొన్న ఎల్సెవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలికా వర్మ




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విజ్ఞాన వనరుల కేంద్రం (కే.ఆర్.సీ. లేదా గ్రంథాలయం) ఆధ్వర్యంలో సైన్స్ డైరెక్ట్ ఏఐ సాధనం, లీప్ స్పేస్ పై ఒకరోజు ఆన్ లైన్ శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పరిశోధకుల పండిత సాహిత్యాన్ని మరింత సమర్థవంతంగా కనుగొని, విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. ఎల్సెవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలికా వర్మ ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకురాలిగా వ్యవహరించారు. అధునాతన సాహిత్య ఆవిష్కరణ, పరిశోధన అంతర్దృష్టులు, విద్యా సహకారం కోసం సైన్స్ డైరెక్టర్ ఏఐ ఆధారిత ప్లాట్ ఫామ్ లీప్ స్పేస్ ను ఉపయోగించడంపై ఆమె ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించారు.

ఇందులో భాగంగా, లోతైన పరిశోధన అంతర్దృష్టులను రూపొందించడానికి స్కోపస్ డేటా, సైన్స్ డైరెక్టర్ పూర్తి-టెక్స్ట్ వనరులను ఈ సాధనం ఎలా ప్రభావితం చేస్తుందో ఆమె వివరించారు. అంశాలను అన్వేషించడం, నిపుణులను కనుగొనడం, నిధుల లభ్యత వంటి కీలక అంశాలు ఈ శిక్షణలో ఉన్నాయి. ఇవి పరిశోధకులు వర్ధమాన పరిశోధనా రంగాలను అన్వేషించడానికి, అలాగే సహకార, నిధుల అవకాశాలను గుర్తించడానికి వీలు కల్పిస్తాయి.

అంశాల అన్వేషణలో భాగంగా, సాలిడ్-స్టేట్ బ్యాటరీ టెక్నాలజీలో పరిణామాలు, మానవ ఆరోగ్యంపై మైక్రోప్లాస్టిక్ ల ప్రభావం చుట్టూ తలెత్తుతున్న ప్రశ్నలు, సీఆర్ఐఎస్పీఆర్ జన్యు సవరణలో ఇటీవలి పురోగతులు, చర్చలు వంటి ప్రస్తుత పరిశోధనాంశాలను ఆమె వివరించారు.

జనరేటివ్ ఏఐ భద్రత, పీఎఫ్ఏఎస్ కాలుష్యం, నివారణ, అలాగే భారీ భాషా నమూనాల (ఎల్ఎల్ఎం) మూల్యాంకన పరిశోధన వంటి రంగాలలో అగ్రశ్రేణి రచయితలు, పరిశోధకులను గుర్తించడంపై శివాలికా మార్గనిర్దేశం చేశారు. వ్యవసాయంలో ప్రారంభ దశ పీఎఫ్ఏఎస్ పరిశోధనకు మద్దతు ఇచ్చే సంభావ్య గ్రాంట్లను, మైక్రోప్లాస్టిక్స్, మానవ ఆరోగ్యంపై అధ్యయనాలు, ఓపెన్ సైన్స్, పరిశోధన మౌలిక సదుపాయాలను ప్రోత్సహించే చొరవలను గుర్తించడంలో పరిశోధకులకు సహాయపడే 'ఫైండ్ ఫండింగ్ ఫీచర్'ను కూడా ఆమె వివరించారు. తొలుత, గీతం చేపడుతున్న పరిశోధనా ప్రాజెక్టులకు ఎల్స్ వియర్ ఎలా మద్దతు ఇస్తోందీ ఆ సంస్థకు చెందిన ప్రణవ్ శుక్లా వివరించారు. గీతంలోని వివిధ విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కే.ఆర్.సీ. డైరెక్టర్ ఎస్.పి.ఏ. బాలసుబ్రమణియన్, ఉప గ్రంథపాలకుడు కె. రామకృష్ణల పర్యవేక్షణలో ఈ ఆచరణాత్మక ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, సహాయ గ్రంథపాలకుడు కె. దుర్గాప్రసాద్ సమన్వయం చేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి : బీజేపీ పోరుబాట

నాచారం (వాయిస్ టుడే):బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఉమ్మడి నాచారం, ఉమ్మడి మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం "ప్రజా పాలన" పేరుతో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ (దిశా సభ్యులు) మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో గొప్ప గొప్ప హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి ప్రజల తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కింది హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు:

ఆసరా, వితంతు పెన్షన్‌ను 4000కు పెంచాలి
వికలాంగుల పెన్షన్‌ను 6000కు పెంచాలి
నిరుద్యోగ భృతి 4000 ఇవ్వాలి
మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇవ్వాలి
ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి
విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వాలి
కళ్యాణ లక్ష్మి 1 లక్షతో పాటు తులం బంగారం ఇవ్వాలి

రైతు భరోసా, ఇతర ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి, దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంయుక్త నాచారం,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, శైలేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, కాటిపల్లి రవీందర్ రెడ్డి, ఎశీత్‌వర్‌వస కార్పొరేటర్ అనిత పద్మారెడ్డి, గోపాల్ గౌడ్, మోహన్ రెడ్డి, ప్రకాశ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, పాదం వెంకటేష్, నవీన్ గౌడ్, నవీన్ రెడ్డి, దయా గౌడ్, మంజుల వాణి,వరలక్ష్మి,బాలు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలి

### బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

### అభివృద్ధి పనులలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి.



కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే): జీహెచ్ఎంసీ పునర్విభజన అనంతరం ఏర్పడిన సర్కిళ్లు, వార్డుల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఈరోజు పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కెపి.వివేకానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ పునర్విభజన తర్వాత ఏర్పడిన నూతన వార్డుల్లో ప్రజల అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, స్థానిక ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని వార్డులలో సమగ్ర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను అందించాలన్నారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, స్మశాన వాటికలు, పార్కులు, నాలాలు, వీధిదీపాలు తదితర సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వివిధ కాలనీలు, బస్తీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళిక బద్దంగా వ్యయప్రణాళికలు రూపొందించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్.ఈ. శ్రీకాంతి, ఈఈ భద్రు, డీఈలు పాపమ్మ, అనురాగ్, విరాట్ రాజ్‌కుమార్, వసంత, బాలమురళీ, ఏఈలు సురేందర్ నాయక్, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, రవీందర్, కీర్తిరెడ్డి, సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి లో గల శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న రేణుక ఎల్లమ్మ తల్లిని మరియు చిత్తారమ్మ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చింతల సాయి యాదవ్, రమేష్ యాదవ్, దేవేందర్ యాదవ్, అందే మహేష్ యాదవ్ మరియు కాంగ్రెస్ నాయకులు శివకుమార్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, జిమ్మీ దేవేందర్, దప్పు నరేందర్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సర్కిల్ దూలపల్లి డివిజన్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రమరామిక మల్లికార్జున స్వామి వారి జాతర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు దేవేందర్ యాదవ్, రవీందర్ (సంజీవ్) యాదవ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, దుండిగల్ సర్కిల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, స్థానిక నాయకులు పెంటయ్య యాదవ్, రమేష్ యాదవ్, దేవేందర్ యాదవ్, పవన్ యాదవ్, యాదయ్య యాదవ్, మదన్ యాదవ్, నరేందర్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేషనల్ అవార్డు అందుకున్న మహా ఎమ్మార్పీఎస్ మీడియ ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే): డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ నేషనల్ అవార్డు 2025 సంవత్సరంకు గాను మహా ఎమ్మార్పీఎస్ మీడియ ఇంచార్జ్ రాగాల ఆనంద్ కుమార్ మాదిగ ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగానే తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. రాగల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జీవన్ రామ్ నేషనల్ అవార్డు నన్ను రికమెండ్ చేసిన మహా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ కి ధన్యవాదాలు తెలియజేశారు.



## మేడిపల్లి పిఎస్ నూతన సిఐగా చింత శంకరయ్య




మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, మర్చి 16 : మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా చింత శంకరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత సీఐ ఆర్.గోవింద రెడ్డి, నూతన సీఐ చింత శంకరయ్యకు స్టేషన్ ఎస్ఐలు, సిబ్బందితో కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్.గోవింద రెడ్డి కి అందరూ కలిసి వీడ్కోలు తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా 300 హెల్మెట్లను పంపిణీ




సికింద్రాబాద్ (వాయిస్ టుడే): రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడుకోవడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీ. హనుమంతరావు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తమ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదు విద్యానగర్ ఉస్మానియా విశ్వవిద్యాలయ క్యాంపస్ చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా 300 హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హనుమంత రావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు కారణంగా ప్రాణనష్టం జరుగుతుందని, హెల్మెట్ వాడకం ద్వారా ఆ ప్రమాదాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలన్నారు.




## ఘనముగా స్వయం పరిపాలన దినోత్సవం.

హైద్రాబాద్ (వాయిస్ టుడే): గుడేబల్లూరు గ్రామంలోని మార్గదర్శి విద్యాలయంలో సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి ఒకరోజు విద్యార్థులకు పాఠాలు బోధించి స్వయం పరిపాలన దినోత్సవంను ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్గా సి. మాధురి. డీఈఓ గా శివశంకర్, డిప్యూటీడీవో నవీన్, ఎంఈఓ గా సుస్మిత, ప్రధానోపాధ్యాయులుగా శివకుమార్, పాఠశాల కరస్పాండెంట్ నితిన్, పి ఈ టి గా జనార్ధన్, జయ ప్రకాష్, జై కృష్ణ, విష్ణువర్ధన్ ,తిరుమలేష్, తారక్ ,పవన్ కుమార్ ,రాజేశ్వరి ,రాధిక, అంకిత ,భ్రమరాంబిక ,సురేఖ ,మహేశ్వరి ,భూమిక ,త్రివేణి, ఉపాధ్యాయులు తదితరులు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించిన విద్యార్థులకు పాఠశాల తరఫున బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి నరసింహులు, మేనేజ్మెంట్ అధ్యక్షులు జి ప్రహ్లాద రెడ్డి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పూజారి లక్ష్మణ్, మాగనూరు మార్గదర్శిపాఠశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ రెడ్డి, గుడేబల్లూరు పాఠశాల ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, చైత్ర మేడం, నవీన్ కుమార్ రెడ్డి ,లక్ష్మణ్, ఊర్మిళ, భవాని, రేణుక,వర్ష ,నికిత ,మహేశ్వరి, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## తగు నీటి సమస్య తీర్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండి మైసమ్మ 294 డివిజన్ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో తాగునీటి విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యంగా తాగునీటి సమస్యను వారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆయన తన బి కే ఆర్ ఫౌండేషన్ ద్వారా బోర్ వేయించి ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగింది సంతోషం వ్యక్తం చేసిన కాలనీ ప్రజలు కిషోర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి వస్తే సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్ డబల్ బెడ్ రూమ్ జనరల్ సెక్రెటరీ నాగేష్ సంతోష్ పాషా భాస్కర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాతృమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

పటాన్చెరు : గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాతృమూర్తి గూడెం మాణెమ్మ ని సోమవారం ఉదయం రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హరీష్ రావుతో పాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి , నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు.



## శ్రీ లక్ష్మీ అనంత పద్మస్వామి వారి బ్రహ్మోత్సవాలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : శ్రీ లక్ష్మీ అనంత పద్మస్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. మాజీ కౌన్సిలర్లు పట్లోల రవీందర్ రెడ్డి, సుచరిత కొమురయ్య ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాల మొదటి రోజు స్వామివారికి సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. రెండవ రోజు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి సాయంత్రం పుష్పయాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడవ రోజు స్వామివారి రథోత్సవం భక్తుల నడుమ ఘనంగా జరిగింది. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన పండితులు మరియు ఆలయ కమిటీ సభ్యులను ఆదివారం ఘనంగా సన్మానించారు. సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మాజీ కౌన్సిలర్లు పట్లోల రవీందర్ రెడ్డి, సుచరిత కొమురయ్య, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మహేందర్, డీలర్ రాజు, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, ఆనంద్ గౌడ్, నవీన్ రెడ్డి, మున్నూరు రవి, దయాకర్, యాదగిరి, నాగిరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్

### అంత్యక్రియలకు అవసరమైన ఖర్చులను నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ ఆర్థిక సహాయం అందించి మానవతా విలువలను చాటారు.



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు మండలం ముత్తంగి GHMC డివిజన్ పరిధిలోని కర్దనూర్ గ్రామం ఎల్లమ్మ గుడి వద్ద నివసిస్తున్న వృద్ధ దంపతుల్లో ఒకరు అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందగా, ఆయనకు ఎవరూ లేకపోవడంతో స్థానిక కర్ధనుర్ గ్రామస్తులు సహాయం కోరారు. ఈ విషయాన్ని తెలుసుకున్న MDR ఫౌండేషన్ వెంటనే స్పందించి మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది. వృద్ధురాలు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రాని సమయంలో MDR ఫౌండేషన్ ముందడుగు వేసి మానవతా సేవను చాటుకోవడం స్థానికులు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, అవసర సమయంలో సహాయం అందించిన మాద్రి పృథ్వీరాజ్ మరియు MDR ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## పాశమైలారం మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా మల్లన్న కళ్యాణ మహోత్సవం

పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత, మాజీ జడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ మోటే కృష్ణ యాదవ్, కౌన్సిలర్లు సంధ్య నవీన్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీధర్, చందు, రాజ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎనిమిది గంటల్లోనే ఏఆర్ కానిస్టేబుల్ హత్య కేసును ఛేదించిన ఉప్పల్ పోలీసులు : డిసిపి సురేష్ కుమార్

**- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిసిపి సురేష్ కుమార్**

**- కేసును ఛేదించినందుకు ఉప్పల్ పోలీసులకు రివార్డుల ప్రదానం**





ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలుకా నగర్‌లో ఆదివారం రాత్రి హత్య జరిగిన సంఘటనకు సంబంధించిన విషయాన్ని ఎనిమిది గంటల వ్యవధిలోనే ఉప్పల్ పోలీసులు చేదించారు. ఉప్పల్ డిసిపి కార్యాలయంలో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, డిసిపీ సురేష్ కుమార్ ఈ కేసు వివరాలను వివరించారు. చిలుకా నగర్‌లోని శ్రీనివాస హైట్స్ అపార్ట్‌మెంట్ సమీపంలో, ఆదివారం రాత్రి తీవ్ర రక్తస్రావ గాయాలతో ఒక 35 ఏళ్ల వ్యక్తి రోడ్డుపై పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే, పెట్రోలింగ్ బృందం, ఎస్ హెచ్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ సుధీర్ (35) అనే వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. సుధీర్, సిటీ సెక్యూరిటీ వింగ్ (సి ఎస్ డబ్ల్యూ )లో ఏ ఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. సుధీర్,సంతోష్ గత 7--8 ఏళ్లుగా స్నేహితులుగా ఉంటూ, తరచుగా కలిసి మద్యం సేవించేవారు. మూడు రోజుల క్రితం, సుధీర్ తన బావ గృహప్రవేశ కార్యక్రమానికి సంతోష్‌ను ఆహ్వానించాడు. అయితే, సంతోష్ సుధీర్ ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడంతో వారి మధ్య అపార్థాలు తలెత్తాయి. గత మూడు రోజులుగా, వీరిద్దరూ వాట్సాప్ సందేశాల ద్వారా వాదించుకుంటూ, ఒకరినొకరుదూషించుకుంటూ, సవాళ్లు విసురుకున్నారు. చివరకు, వీరిద్దరూ ఆదర్శ నగర్ మైదానం సమీపంలో కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. వారు కలుసుకునే సమయానికి, ఇద్దరూ మద్యం మత్తులో ఉన్నారు. వారి మధ్య తీవ్ర వాగ్వాదం చెలరేగి, అది కాస్తా ఘర్షణగా మారింది. ఈ ఘర్షణ సమయంలో, సంతోష్ తన కీచైన్‌కు ఉన్న ఒక చిన్న కత్తిని తీసి, సుధీర్‌ను పలుమార్లు పొడిచాడు. తీవ్ర గాయాలపాలైన సుధీర్ అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించాడు, కానీ తీవ్ర రక్తస్రావం కారణంగా రోడ్డుపైనే కుప్పకూలి మృతి చెందాడు.

ఈ సంఘటన జరిగిన సమయంలో, తరుణ్ అనే మరో వ్యక్తి కూడా సంతోష్‌తో పాటు అక్కడే ఉన్నాడు. సంఘటనా స్థలం నుండి ద్విచక్ర వాహనంపై పారిపోవడానికి తరుణ్, సంతోష్‌కు సహాయం చేశాడు. నేరం చేసిన అనంతరం, వీరిద్దరూ నాగారం ప్రాంతం వైపు పారిపోవడానికి ప్రయత్నించారు. ఎస్‌ఓటి పోలీసులు, శాంతిభద్రతలు ( లా అండ్ ఆర్డర్ ), సిసిఎస్ విభాగాలకు చెందిన పోలీసు బృందాలు ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. సోమవారంతెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలున్న దుస్తులు, మొబైల్ ఫోన్లు, పారిపోవడానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. ప్రధాన నిందితుడు సంతోష్ గతంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్యాయత్నం కేసులో (సెక్షన్ 307) పాల్గొన్నాడు. సోషల్ మీడియాలో తనను తాను "వీధి పోరాట యోధుడు"గా చిత్రీకరించుకునేవాడు. సంతోష్ గతంలో ఆటో డ్రైవర్‌గా పనిచేశాడు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు, ఆ తర్వాత వారిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. కేసును త్వరగా ఛేదించినందుకు ఉప్పల్ పోలీసు బృందాన్ని డిసిపి సురేష్ కుమార్ అభినందించి, వారికి రివార్డులు అందజేశారు. అదనపు డిసిపిలు ఎన్. వెంకటరమణ, ఎన్. నరసింహారెడ్డి, ఎసిపిలు వై. వెంకట్ రెడ్డి, అంజయ్య, ఇన్‌స్పెక్టర్లు వై. రామలింగారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, సబ్-ఇన్‌స్పెక్టర్లు ఎ. మాధవ్ రెడ్డి, వి. చిరంజీవి ఇతర పోలీసు సిబ్బంది విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.



## భాగ్యరధి డిగ్రీ కాలేజ్‌లో ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే ) : భాగ్యరధి డిగ్రీ కాలేజ్‌లో ట్రాఫిక్ అవగాహన సదస్సు చింతల్‌లోని భాగ్యరధి డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహా రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ నియమాలు, రహదారిపై పాటించాల్సిన జాగ్రత్తలు, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్‌లో మెసేజ్‌లు టైప్ చేస్తూ నడవడం లేదా డ్రైవింగ్ చేయడం, రోడ్డు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం వలన జరిగే ప్రమాదాలు మరియు మరణాలపై వీడియోలు చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే భారతీయ న్యాయ సంహిత (బి న్ సి )లోని సెక్షన్ 105 గురించి కూడా వివరించి, చట్టాలను ఉల్లంఘించినట్లయితే ఎదురయ్యే శిక్షల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలి, అలా చేస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం మరియు మూడో సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ట్రాఫిక్ భద్రతపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రహదారి భద్రతపై బాధ్యతా భావాన్ని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.



## బాచుపల్లిలో చలివేంద్రం ప్రారంభం

కుత్బుల్లాపూర్ మార్చ్ 16(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ఎక్స్ రోడ్స్ వద్ద వాసవి క్లబ్ బాచుపల్లి మరియు ఆర్యవైశ్య సంఘం బాచుపల్లి సంయుక్త ఆధ్వర్యంలో చలివేంద్రం మరియు ఉచిత మజ్జిగ కేంద్రం ప్రారంభించబడింది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వి 105ఎ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, అల్లాడి మహేష్, కొలన్ వీరేందర్ రెడ్డి , కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ కృష్ణ రెడ్డి,సంగమేశ్వర్, రాఘవేంద్ర, సుధాకర్, శ్రీకాంత్, శ్రీరామ్, ప్రభాకర్ వీరేష్, శ్రీనివాస్, నితేష్, కార్తిక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ (పోచమ్మ టెంపుల్) ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవం లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి. సి సి కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో సీసీ కెమెరాల ముఖ్యపాత్ర పోషిస్తునాయని, నేటి ఆధునిక కాలంలో నేరాలను తగ్గించడానికి మరియు ప్రజల్లో భద్రతా భావన పెంచడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా మారాయి అని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిసర ప్రాంతాల్లో జరిగే అనుచిత కార్యకలాపాలను గుర్తించడంలో సహాయపడతాయి అన్ని అలాగే ప్రజలు సురక్షితంగా జీవించేందుకు ఈ వ్యవస్థ ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కాలనీ వాసులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. మన ప్రాంతం ఎల్లప్పుడూ శాంతి, భద్రతలతో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఈ సీసీ కెమెరా ప్రారంభోత్సవాన్ని రావడం చాలా సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ప్రెసిడెంట్ నంగి శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి శ్రీనివాస్, ట్రెజరర్ సతీష్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జక్కుల సంపత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, విజయేంద్ర రాజు లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.



**మాజీ ఎమ్మెల్సీ తెలంగాణ ఉద్యమ నేత ఎలిమినేటి కృష్ణారెడ్డి ని నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తంగళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారి ఆరోగ్య బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరప్షన్ కబ్జాలు లేని పాలన,ఎలాంటి అవినీతి తావివ్వకుండా , బోనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధి పథం లో నడపాలని ఆయన కోరినట్లు వారు తెలిపారు.** **- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి )**

## భువనగిరిలో 'బిగ్ మార్ట్' మొబైల్ యాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):- స్థానిక ప్రజలకు తక్కువ ధరకే నిత్యావసర వస్తువులను చేరవేసే లక్ష్యంతో రూపొందించిన 'బిగ్ మార్ట్' ( బిగ్ మార్ట్ ) మొబైల్ యాప్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. పట్టణంలోని అజాద్ రోడ్ రామాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అజాద్ రోడ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, యువ టీమ్ సభ్యుడు మచ్చ భరత్ తన సొంత మేధస్సుతో ఈ యాప్‌ను రూపొందించారు. ప్రముఖ డెలివరీ యాప్‌లకు దీటుగా, అతి తక్కువ డెలివరీ చార్జీలతో ఇంటికే సరుకులను అందించడం ఈ యాప్ ప్రత్యేకత..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక యువత ఇలాంటి వినూత్న ఆలోచనలతో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. బిగ్ మార్ట్ యాప్ ద్వారా భువనగిరి ప్రజలకు సమయం మరియు డబ్బు ఆదా అవుతుందని, తక్కువ ఖర్చుతోనే సేవలు పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి, స్థానిక 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత, పీసీసీ మాజీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్లు చల్లగురుగుల రఘు బాబు, జాలిగం విగ్నేష్, నర్సింగ్, జంగిటి వినోద్, యువ టీం కన్వీనర్ సూదగాని రాజు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, వార్డు పెద్దలు కైరంకొండ వెంకటేష్, వంగరి లక్ష్మీ నారాయణ, కొల్లోజు. సతీష్ ,వెల్దుర్తి రఘునాథ్,వెల్దుర్తి గోపి, వెల్దుర్తి.శ్రీనాథ్, చుంచు హరీష్, గంజి రాజు, భాస్కర్ పంతులు, ధోంత సన్నీ,28 వార్డ్ యువత తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్బీ కాలనీలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

## -- 300 మంది పరీక్షలు



కూకట్ పల్లి : మార్చి 16(వాయిస్ టుడే): కేపీహెచ్బీ కాలనీ ఆరవ ఫేజ్ సీనియర్ సిటిజన్ భవనంలో ఆదివారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. బసవతారకం ఇండో--అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో కీర్తిశేషులు మందలపు రోజా రాణి జ్ఞాపకార్థం ఆమె భర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో సుమారు 300 మంది మహిళలు, పురుషులు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత ఒకటిన్నర సంవత్సరంగా బసవతారకం ఇండో--అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో కేపీహెచ్బీ కాలనీ పరిసర ప్రాంతాల్లో అనేక మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజా ఆరోగ్యంపై చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధి విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ముందస్తుగా స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా వ్యాధిని గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం అవసరమని తెలిపారు. రాబోయే రోజుల్లో కూకట్పల్లి నియోజకవర్గం అంతటా ఇలాంటి క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మందలపు సాయిబాబు చౌదరి మాట్లాడుతూ, మారుతున్న జీవన విధానాలు మరియు ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల క్యాన్సర్ వ్యాధి ఎక్కువగా కనిపిస్తున్నదని అన్నారు. క్యాన్సర్‌ను అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుల సూచన మేరకు చికిత్స తీసుకుంటే వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు. అలాగే 15 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి కొన్ని ప్రివెంటివ్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, అవి వేయించుకోవడం ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిక్స్ ఫేజ్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి, సుబ్బరాజు, లక్ష్మీ రెడ్డి తదితరులు మాట్లాడుతూ సాయిబాబు చౌదరి సమాజ హిత కార్యక్రమాలు చేపడుతూ ప్రజల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు విజయ్ కుమార్ చౌదరి, రామారావు, కోటేశ్వరరావు, అప్పారావు, సాంబశివారెడ్డి, భానుమతి, తిరుమలమ్మ, రామకృష్ణ, బీవీ సుబ్బరాజు, పీఎస్ఎస్ బోస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, కాజా నవీన్, చిలుకూరి గోవిందరాజు, రామ్, గంగాధర్, దత్తు, నైన్ యాడ్స్ లక్ష్మణ్, లెక్చరర్ శ్రీనివాస్, జయప్రకాశ్, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనాథ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## మే 20న ఐఎఫ్ డబ్ల్యూజే ఎన్నికలు

### కేంద్ర సహాయ ఎన్నికల అధికారిగా మామిడి సోమయ్య

### ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ.. ఈనెల 26 వరకు నామినేషన్లు



హైదరాబాద్, మార్చి 16: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) దేశవ్యాప్త ఎన్నికల షెడ్యూల్ ను ఆ సంఘం ప్రధాన ఎన్నికల రిటర్నింగ్ అధికారి (సీఆర్వో) సంతోష్ చతుర్వేది విడుదల చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిలర్లు, అనుబంధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ సంఘం జాతీయ అధ్యక్ష ఎన్నికలు మే 20న ఢిల్లీలో జరుగుతాయి. ఎన్నికల నిర్వహణకు రాష్ట్రాల వారీగా ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నియామకం కొనసాగుతుంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే ప్రతినిధి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను కేంద్ర సహాయ ఎన్నికల అధికారి (ఏసీఆర్వో) గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రెండేళ్లకోసారి ప్రతిష్ఠాత్మకంగా జరిగే ఐఎఫ్ డబ్ల్యూజే ఎన్నికలు సజావుగా జరిగేలా తనను ఏసీఆర్వో గా నియమించడం అభినందనీయమని, తనకు అప్పగించిన ఈ బాధ్యతను సంఘం నియమ, నిబంధనల మేరకు నిజాయితీగా అమలు చేస్తానని అన్నారు. జాతీయ అధ్యక్షుడి ఎన్నికతో పాటు రాష్ట్రాల వారీగా జాతీయ మండలి సభ్యులు, రాష్ట్ర ప్రతినిధుల ఎన్నిక కూడా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 16 నుంచి 26వ తేదీ వరకు నామినేషన్ ల స్వీకరణ, 28న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 5న నామినేషన్ల ఉపసంహరణ, మే 20న పోలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది జాతీయ మండలి సభ్యులు, మరో 12 మంది రాష్ట్ర ప్రతినిధుల ఎన్నిక జరుగుతుందని తెలిపారు.



## ఏప్రిల్ 4న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

హైదరాబాద్, మార్చి 16: రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం మైదానంలో ఏప్రిల్ 4న సాయంత్రం 5 గంటలకు నిర్వహించే హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని హిందూ సమ్మేళనం అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ పిలుపునిచ్చారు. హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రాజేంద్రనగర్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు బాలరాజ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అమరేందర్, సంయుక్త కోశాధికారి పెంటయ్య, ప్రచార కమిటీ కార్యదర్శి వేముల రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. హిందువులను ఒకదాటిపైకి తెచ్చి సనాతన ధర్మం పరిరక్షణ కోసం భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక విలువలు అందించేందుకు హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలన్న లక్ష్యంతో హిందూ మేళనం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.నాగేశ్వరరావు నియామకం



హైదరాబాద్,మార్చి 16: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, పెన్షనర్ల జాతీయ సంస్థ నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా ఎం.నాగేశ్వరరావు నియమితులయ్యారు. నాగేశ్వరరావు నియామకాన్ని ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు ఎం. రాఘవయ్య, ప్రధానకార్యదర్శి ఎన్ఎస్ పిళ్లై ప్రకటించారు. అణుశక్తి విభాగంలో మాజీ సీనియర్ అధికారిగా ఎం.నాగేశ్వర్ రావు దీర్ఘకాలం విశిష్ట సేవలందించి డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ హోదాలో పదవీ విరమణ చేశారు. తన సేవా కాలంలో అనేక ముఖ్యమైన పరిపాలనా, ఆర్థిక బాధ్యతలను నిర్వహించారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఎన్ఎఫ్ సీ, డీఏఈ రిటైరీజ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలందిస్తూ, రిటైరీలు, ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం కోసం చురుకుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం నారాయణగూడలో ఆయన మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన రాఘవయ్య, ఎన్ఎస్ పిళ్లైలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## హైదరాబాద్‌లో మాల జంగం కుల ఆత్మగౌరవ శంఖారావం సభ

హైదరాబాద్ ఖైరతాబాద్లోని విశ్వేశ్వరయ్య భవన్లో మాల జంగం కుల ఆత్మగౌరవ శంఖారావం సభ జరిగింది. తెలంగాణ రాష్ట్ర మాల జంగం మహేశ్వర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పర్సా శ్యామ్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాల జంగాలు తమ హక్కులను సాధించుకున్నప్పుడే సమాజంలో ధైర్యంగా నిలబడగలరని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు.

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్సా శ్యామ్రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మాల జంగం కుల జనాభా 40 నుంచి 50 వేల వరకు ఉంటుందని, కానీ కుల గణనలో కేవలం 3170 మందిగానే చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మందికి కుల ధ్రువపత్రాలు లేకపోవడం ఇందుకు ప్రధాన కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరి వెంకటేశం, రాజేందర్, కన్వీనర్ ఉమాపతి, సత్యమహేష్, ఉపాధ్యక్షులు ఉమేష్, మచ్చేందర్, సదానందం, మాధవి, చిరంజీవి, పావని తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో బీసీలకు రూ.60 వేల కోట్లు కేటాయించాలి

### బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి



హైదరాబాద్, మార్చి 16: రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ లో బీసీ మేధావులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ.. దేశంలో సగానికి పైగా జనాభా కలిగిన బీసీ వర్గాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా చూస్తోందని తీవ్రంగా ఖండించారు. బీసీల రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయింపులు వంటి కీలక అంశాల్లో కేంద్రం చూపుతున్న నిర్లక్ష్య వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. బీసీలను చిన్నచూపు చూసిన రాజకీయ శక్తులు చరిత్రలో నిలవలేకపోయాయని, అదే గతి మరెవరికైనా తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ.3 లక్షల కోట్లకు పైగా ఉండనున్న నేపథ్యంలో బీసీల జనాభా దామాషా ప్రకారం భారీ కేటాయింపులు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. గత రెండు బడ్జెట్లలో బీసీలకు తగిన నిధులు కేటాయించకపోవడం బాధాకరమని పేర్కొంటూ, ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.60 వేల కోట్లను బీసీ సంక్షేమం, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేకంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కులగణన ఆధారంగా బీసీల అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ తీసుకురావాలని ఆయన సూచించారు. బీసీల ఓట్లతోనే ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని గుర్తుచేస్తూ, ఇప్పుడు జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. "మేమెంత జనాభా... మా బడ్జెట్ అంతా" అనే నినాదంతో బీసీ వర్గాలు తమ హక్కుల కోసం మరింత ఐక్యంగా పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు. బీసీలకు తగిన బడ్జెట్ కేటాయించడం కేవలం సంక్షేమ చర్య మాత్రమే కాకుండా, అది నిజమైన సామాజిక న్యాయం సాధనకు తీసుకునే చారిత్రాత్మక నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, రమణ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ముఫఖం జాహ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో చైర్మన్ మహమ్మద్ ఉల్లాహ్ ఏర్పాటు చేసిన దావత్ ఇఫ్తార్ కార్యక్రమంలో అమర్ జావీద్ పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



## అల్విన్ కాలనీలో ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు

### -- పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మాద్రి పృథ్వీరాజ్ మరియు గూడెం విక్రం రెడ్డి.

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో సల్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పవిత్ర రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఇఫ్తార్ విందు ఆరగించారు.

అనంతరం అక్కడికి వచ్చిన ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ రంజాన్ మాసం అనేది కేవలం ఉపవాసానికి మాత్రమే పరిమితం కాకుండా, సహనం, దయ, సేవాభావం మరియు పరస్పర ప్రేమను పెంపొందించే పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం మన దేశ సంస్కృతికి ప్రతీక అని, ఇలాంటి ఇఫ్తార్ విందులు సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని తెలిపారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, ఆరోగ్యం మరియు అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భరత్, కృష్ణ, రాజు, శ్రీను, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు మరియు ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అధికారుల కళ్లు తెరిపించిన మాజీ కార్పొరేటర్ మహేందర్

### - వినూత్నంగా నేలపై కూర్చుని వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం



కూకట్‌పల్లి : మార్చి 16(వాయిస్ టుడే): ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమంలోనే అధికారుల నిర్లక్ష్యం బయటపడిన ఘటన మూసాపేట్‌లో చోటుచేసుకుంది. మూసాపేట్ డివిజన్‌లో తీవ్రంగా పెరిగిన దోమల సమస్యపై అధికారులు స్పందించకపోవడాన్ని నిరసిస్తూ మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నేలపై కూర్చుని వినతిపత్రం సమర్పించి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అధికారుల వైఖరిపై మహేందర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలోనే సమస్యలు పెండింగ్‌లో ఉండటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ప్రజలు ఎన్నిసార్లు సమస్యలను తెలియజేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, అందుకే తన నిరసనను ఈ విధంగా తెలియజేయాల్సి వచ్చిందని తెలిపారు. మూసాపేట్ పరిధిలోని మైసమ్మ చెరువు, కాముని చెరువుల్లో పెరిగిన గుర్రపు డెక్క (వాటర్ హైసింత్) కారణంగా దోమలు విపరీతంగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. దోమల వల్ల ప్రజలు డెంగ్యూ, వైరల్ జ్వరాలతో బాధపడుతున్నా అధికారులు మాత్రం ఏసీ గదుల్లో కూర్చుని నిర్లక్ష్యం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. తక్షణమే చెరువుల్లో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించి, విస్తృతంగా ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించేలా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. "మీరు కుర్చీల్లో కూర్చుని కాలక్షేపం చేస్తుంటే సామాన్య ప్రజలు దోమల కాటుతో నరకం అనుభవిస్తున్నారు. మీ నిర్లక్ష్యం పోయే వరకు మా పోరాటం ఆగదు" అని మహేందర్ స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ బీజేపీ నాయకులు జీఎస్ రవికుమార్ గౌడ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరి, స్వామి, సంతోష్, రవి తదితరులు పాల్గొని అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు.





## ఆర్చరీలో జోషితకు స్వర్ణ పతకం

హైదరాబాద్, మార్చి 16: జాతీయ కాంపౌండ్ ఆర్చరీ విభాగంలో ఆర్చరీ పోటీలో నగరానికి చెందిన వీరవల్లి జోషిత అద్భుత ప్రతిభను కనబరిచి జూనియర్స్ విభాగంలో స్వర్ణ పతకం, సబ్ - జూనియర్స్ విభాగంలో కాంస్య పతకం సాధించింది. హిమాచల్ ప్రదేశ్ లో మార్చి 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు 4వ ఎన్టిపిసి, నేషనల్ ర్యాంకింగ్ ఆర్చరీ టోర్నమెంట్ జరిగింది. ఈ పోటీలలో హైదరాబాద్ కు చెందిన 15 సంవత్సరాల వి.జోషిత పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చింది. మహర్షి విద్యా మందిర్ 10వ తరగతి చదువుతోంది. కొంపల్లిలోని అరుణ్ ఆర్చరీ అకాడమీలో కోచ్ అరుణ్ కుమార్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతోంది. జోషిత. జాతీయ స్థాయి ఎంపికలకు అర్హత పొందేందుకు ఈ పోటీలు ముఖ్యమైన ర్యాంకింగ్ ఈవెంట్ గా ఉందని జోషిత తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం 17 మార్చి 2026



## ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఉప్పల్, మార్చి 16: ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామంతపూర్ డివిజన్ కామాక్షిపురం కమిటీ హాల్ లో నమ్మోజు నాగలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలకు బిజెపి పార్టీ రామంతపూర్ డివిజన్ పూర్వ కార్పొరేటర్ బండారి శ్రీవాణి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ పోటీ కార్యక్రమాలు నిర్వహించగా, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి ఆయమ్మలు, ఆశా వర్కర్లు, ఆర్పీలను వారి సేవలను గుర్తించి సన్మానించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని చిన్నారి భరతనాట్య ప్రదర్శనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆకారపు శరణ్య, గడ్డం భవాని, బీజేపీ సీనియర్ నాయకుడు వెంకన్న, సురేష్ రెడ్డి (జనసేన రాష్ట్ర నాయకులు), ఏఐవిఎఫ్ జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ విశ్వకర్మ, అంబర్ పేట డివిజన్ మహిళా అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే స్వాతి ,కె.రేఖ విచ్చేశారు. ఈ సందర్భంగా మహిళా వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులురామంతపూర్ డివిజన్ మహిళా వింగ్ అధ్యక్షులు ఎన్. నాగలక్ష్మి మాట్లాడుతూ రామంతపూర్ డివిజన్‌లో మహిళల కోసం మహిళా కళ్యాణ మండపం ఏర్పాటు చేయాలని కోరారు. ఏఐవిఎఫ్ గత 7 సంవత్సరాల నుండి మహిళలను ప్రోత్సహిస్తూ వారికి చట్టసభల్లో గౌరవం దక్కాలని ఉద్దేశంతో ఏఐవిఎఫ్ పని పనిచేస్తుందని, మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని, మహిళలు తలుచుకుంటే సాధించాలని ఏమీ లేదని, రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అవంతి ఎస్. సునీత, జి. మాధవి,ఉప్పల్ డివిజన్ అధ్యక్షురాలు కె. విజయలక్ష్మి, నోమేశ్వరి, వి సరిత, కే విజయలక్ష్మి, వి సంగీత, ఎం రమ, కే. రత్నమాల, వరలక్ష్మి, పాల్గొన్నారు.



## మహిళలకు రంజాన్ రేషన్ కిట్స్, చీరలు పంపిణీ

మంచిర్యాల, మార్చి 16: రంజాన్ పండుగ సందర్భంగా.. హైదరాబాద్ లోని అన్వర్ ఉల్ ఉలూశీ ఇన్స్టిట్యూషన్స్ సెక్రటరీ నవాబ్ మహబూబ్ అలంఖాన్ ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణం మైనారిటీ ఫంక్షన్ హాల్ నందు పెద్ద ఎత్తున 1500 మంది మహిళలకు రేషన్ కిట్లు మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా అదిలాబాద్ జిల్లా జైనూర్ పట్టణం నందు 1500 మంది మహిళలకు రేషన్ కిట్స్ అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా మైనారిటీ సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ సోదరీమణులకు ఈ రంజాన్ కిట్లు అందించడం మాకు గొప్ప సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. రంజాన్ మాసం శాంతి సహనం సేవ భావాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో సామరస్యం పెంపొందించడంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయం చేసే దిశగా కృషి చేస్తున్నాడని అన్నారు.

## ఈద్గా ఖబ్రస్థాన్ చదును పనులు ప్రారంభం

**తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్**



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మార్చి-16 వాయిస్ టుడే : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలో భాగంగా సోమవారం స్థానిక ఈద్గా ఖబ్రస్తాన్ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ జెసిబి బ్లేడ్ బండితో చదును చేయించారు. అంతేకాకుండా మున్సిపల్ సిబ్బందిచే ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున ప్రార్థనలో పాల్గొంటారని, ఈద్గా ఖబ్రస్తాన్ ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించి చదును చేయించినట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం మైనార్టీలు సంతోషాలతో జరుపుకోవాలని కఠోర ఉపవాస దీక్షలో ఉండి అల్లా కు ప్రార్థించడం వల్ల ఈ ప్రాంతం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ తో పాటు ఈద్గా ఖబ్రస్తాన్ అధ్యక్షులు ఫహీం, ఉపాధ్యక్షులు నయీం, సభ్యులు సంధాని, బాబర్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ కు, పహీమ్, నయీమ్ కృతజ్ఞతలు తెలిపారు.

# "కళారత్న నేషనల్ అవార్డ్" అందుకున్న నక్క పోచ రాజయ్య [నక్క రాజు]

**బహుజన సాహితీ వేత్తలను గుర్తించడమే మన బి.ఎస్.ఎ. లక్ష్యం.**

**సౌత్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ**

**తెలంగాణ అమర వీరుల త్యాగాలను చాటి చెప్పిన డా.దరువు ఎల్లన్న**



బుగ్గారం.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.16 : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన నక్క పోచ రాజయ్య (నక్క రాజు) ఆదివారం సాయంత్రం తిరుపతి లోని జి.ఎస్.కె.ఆర్. భవన్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా "కళారత్న నేషనల్ అవార్డ్" అందుకున్నారు. బహుజన జాతీయవాది మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి సందర్భంగా తిరుపతిలో 18వ జాతీయ స్థాయి సాహితీ వేత్తల సదస్సు,అవార్డుల ప్రధానోత్సవ సభను బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ నిర్వహించారు.

దాదాపు గత రెండు దశాబ్దాలుగా నక్క పోచ రాజయ్య (నక్క రాజు)చేస్తున్న కళా ప్రదర్శనలు, ఆధ్యాత్మిక,ఉద్యమ కళా ప్రదర్శనలు, 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకం,తెలంగాణ ఉద్యమ కారునిగా అందించిన ఉద్యమ కార్యక్రమాలు,నేటికీ సమాజ హితం కోసం ఆయన చేస్తున్న ప్రజా అవగాహన కార్యక్రమాలను,సదస్సులను, యువత గంజాయి,డ్రగ్స్ లకు అలవాటు పడుతున్న నేపథ్యంలో వాటి నివారణ కోసం సదస్సులు, మహిళలకు,బాలికలకు భరోసా లాంటి కార్యక్రమాలను నిర్వహించడం లాంటి అతని గొప్ప కలలను గుర్తించి ఈ "కళారత్న నేషనల్ అవార్డ్" అందించడం జరిగిందని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు. బహుజన సాహితీ వేత్తలను గుర్తించడమే మన బి.ఎస్.ఎ. లక్ష్యం అని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దరువు ఎల్లన్న మాట్లాడుతూ ఈ తెలంగాణ అమర వీరుల త్యాగాలను చాటి చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,కర్ణాటక, తమిళనాడు,కేరళ,పుదుచ్చేరి తదితర రాష్ట్రాల డెలిగెట్స్ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు, పలువురు ప్రముఖులతో పాటు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటి మెంబర్ డా.దరువు ఎల్లన్న,తెలంగాణ రాష్ట్ర కో - ఆర్డినేటర్ విష్ణు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కనుకుట్ల విజయ కుమార్, ప్రముఖ అంబేద్కరిస్ట్ ఉద్యమ నాయకులు మామిడిపల్లి బాపన్న, ప్రముఖ రచయిత,కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.డి.వెంకమ్మ, కేరళ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కళారాణి,తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి రాజేషన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఎన్. వర ప్రసాద్ లతో పాటు వివిధ రాష్ట్రాల, జిల్లాల బాధ్యులు, జాతీయ అవార్డుల సెలెక్షన్ కమిటి సభ్యుడైన సేవా రత్న అవార్డు గ్రహీత,ప్రముఖ ఉద్యమ కారులు చుక్క గంగారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో ఎంపీ రవిచంద్ర ప్రశ్నలు

**-- తెలంగాణకు జల్ జీవన్ మిషన్ నిధులపై కేంద్రం స్పష్టం**




రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, ఎంపీ రవిచంద్ర తెలంగాణలో తాగునీటి సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఆదిలాబాద్ వంటి గిరిజన మరియు మారుమూల జిల్లాల్లో తాగునీటి సదుపాయం ఇంకా పెద్ద సవాలుగా ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేసిన మిషన్ భగీరథ (జల్ జీవన్ మిషన్) పనులను కేంద్ర ప్రభుత్వం మెచ్చుకుందా? అలాగే ఈ పథకంపై స్వతంత్ర మూడవ పక్ష తనిఖీలు నిర్వహించిందా? అనే అంశాలను ఆయన రాజ్యసభలో లేవనెత్తారు. దీనికి కేంద్ర జలశక్తి మంత్రి సీ.ఆర్. పాటిల్ సమాధానమిస్తూ దేశవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ అమలులో కేంద్ర సహాయం పొందని రెండు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. వాటిలో బీహార్ మరియు తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని చెప్పారు. ఈ రెండు రాష్ట్రాలు తమ సొంత నిధులతోనే ఈ పనులను ముందుకు తీసుకెళ్లాయని పేర్కొన్నారు.

ఇప్పుడు నిధులు కోరుతున్నప్పటికీ ఆ పథకం గడువు ముగిసినందున ఆ రాష్ట్రాలను జల్ జీవన్ మిషన్‌లో చేర్చడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఆయా రాష్ట్రాలు ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సమర్పించకపోవడం వల్ల కూడా కేంద్రం నుంచి ఆమోదం లభించలేదని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం 2024లో ఈ పథకాన్ని ప్రారంభించి 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.



## ఘనంగా మల్యాలలో అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ "ఫెస్ట్ యాక్ట్" వార్షికోత్సవ వేడుకలు

మల్యాల: వాయిస్ టుడే : అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ (మల్యాల) ఆధ్వర్యంలో "ఫెస్ట్ యాక్ట్" పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మల్యాల సిఐ ఆఫ్ పోలీస్ శ్రీ నీలం రవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ నీలం రవి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఏకాగ్రతతో పాటు విశాల దృష్టితో సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించేలా విద్యార్థులు కృషి చేయాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించడం ఎంతో స్ఫూర్తిదాయకమని, వారి బోధన పద్ధతులు తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల శ్రేయస్సు మరియు సమాజాభివృద్ధి కోసం కృషి చేస్తున్న డాక్టర్ నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు.

డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా విద్యా రంగంలో అల్ఫోర్స్ సంస్థలు విజయవంతంగా సేవలందిస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని అనేక ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నామని, అల్ఫోర్స్ విద్యాసంస్థలు తెలంగాణ రాష్ట్రంలో ఒక బ్రాండ్ మరియు ట్రెండ్‌గా మారాయని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఆలపించిన పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న కవి నందిని సిధారెడ్డికి ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు

హైదరాబాద్: కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం--2025 మన తెలంగాణకు చెందిన ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డికి లభించడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కరోనా మహమ్మారి మానవాళిని వణికించిన సందర్భాన్ని సిధారెడ్డి తన దీర్ఘ కవిత "అనిమేష" ద్వారా వివరించిన తీరును అభినందిస్తూ కేంద్ర ప్రభుత్వం సాహిత్య పురస్కారాన్ని ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ మట్టివాసన తెలిసిన సిధారెడ్డి మనమందరం గర్వించదగ్గ గొప్ప కవి, రచయిత అని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. మంజీరా రచయితల సంఘాన్ని ఏర్పాటు చేసి ఇతర సాహితీవేత్తలతో కలిసి తమ రచనలు, కవిత్వం ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించారని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో జరిగిన మహోద్యమంలో సిధారెడ్డి అగ్రభాగాన నిలిచారని కొనియాడారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం సిధారెడ్డిని వరించడం ఆనందదాయకమని, భవిష్యత్తులో కూడా ఆయన మరెన్నో అవార్డులు అందుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్రపతి భవన్‌లో అల్పాహార విందుకు ఎంపీ వద్దిరాజు హాజరు

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం రాష్ట్రపతి భవన్ లో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , దివకొండ దామోదర్ రావు తదితరులు హాజరయ్యారు. ప్రతి ఏడాది పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సమయంలో రాష్ట్రపతి ఎంపీలను అల్పాహార విందుకు ఆహ్వానించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. పార్లమెంట్ మలి విడత బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆహ్వానం మేరకు ఎంపీ రవిచంద్ర, దామోదర్ రావు తదితరులు సోమవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌ను సందర్శించి అల్పాహారం, తేనీరు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీలు పరస్పరం పలకరించుకుని దేశంలోని ప్రస్తుత రాజకీయ, పార్లమెంటరీ అంశాలపై అనౌపచారికంగా చర్చించినట్లు సమాచారం.

## రోడ్ల గుంతలు పూడ్చించిన 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష--రాకేష్



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 16: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని 15వ వార్డులో రోడ్లపై ఉన్న గుంతల వల్ల వాహనదారులు,స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష--రాకేష్ మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టారు. గుంతలు ఉన్న ప్రాంతాల్లో అలాగే మట్టి రోడ్లు సరిగా లేని చోట్ల మట్టితో మరమ్మతులు చేయించి రహదారులను సవరించారు. ఈ సందర్భంగా అరిగెల రాకేష్ మాట్లాడుతూ.... వార్డులో రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం త్వరలోనే మున్సిపల్ కమిషనర్,ఛైర్మన్‌లతో మాట్లాడి రోడ్లు బాగా లేని ప్రాంతాల్లో అలాగే సీసీ రోడ్డు సదుపాయంలేని చోట్ల కొత్త రోడ్లు వేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ వార్డు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా సహకరిస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు



పాల్వంచ మార్చ్ 16 (వాయిస్ టుడే ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో పొట్టి శ్రీరాములు ఎంతగానో కృషి చేశారని ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు చలవాది ప్రకాష్ అన్నారు. సోమవారం పాల్వంచలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. హరిజనులకు దళితులకు ఆలయ ప్రవేశం కోసం నిరాహార దీక్ష చేపట్టిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఆర్యవైశ్య మహాసభ మహిళా నాయకులు పెండ్యాల రోజాలక్ష్మి, ఆర్యవైశ్య మండల నాయకులు గూడెపు శ్రీనివాస్, కంటాల జగదీష్, గర్రె శివ, వంకధార ఇందిరా, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రతిమ, శ్రీనివాస్, సంగమేశ్వరరావు, బచ్చు మూర్తి, తాటి శ్రీనివాస్, ఉప్పల వెంకటేశ్వర్లు, పండ్ల కొట్టు వెంకన్న, పాల్గొన్నారు.

# సమాజ గమనాన్ని మార్చేది, శ్రమనుండి పుట్టింది పాట ఒక్కటే...

## ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రజా వాగ్గేయ కళాకారులు సాంబరాజు యాదగిరి




సూర్యాపేట: నిద్రపోతున్న సమాజాన్ని తట్టి లేపేది సమాజ గమనాన్ని ముందుకు నడిపించేది పాట ఒక్కటేనని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ ప్రజా వాగ్గేయ కళాకారులు సాంబరాజు యాదగిరి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బచ్చల కూర రాంబాబు, బూర్గుల ప్రభాకర్, పఠాన్ మహబూబ్ అలీ, సంధ్య అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1943 స్థాపించబడి నేటికీ 82 వసంతాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. దేశంలోనే అత్యధిక సాంస్కృతిక బృందాలు, ప్రజా కళా సైన్యం కలిగిన ఏకైక సాంస్కృతిక సంఘం ప్రజానాట్యమంటున్నారు. కళ కళ కోసం కాదని, కాసుల కోసం కాదని కల ప్రజల కోసం, వారి ప్రగతి కోసం అని ప్రజానాట్యమండలి పనిచేస్తుందన్నారు. ఉద్యమ ప్రస్థానములు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడిందన్నారు. అనేక ప్రజా పోరాటాలకు తమ పాట, ఆట ద్వారా చైతన్యం కలిగించి హక్కుల సాధనకు అండగా నిలిచిందన్నారు. విష సంస్కృతి, మనుధర్మ శాస్త్రం, మతం, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజానాట్యమండలి నికరంగా పోరాటం చేస్తుందన్నారు. యువతను చెడు మార్గం పట్టిస్తున్న డ్రగ్స్ కు వ్యతిరేకంగా గళం విప్పుతుందన్నారు. కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక, మహిళ, విద్యార్థి, యువజన సంఘాలకు అండగా ప్రజానాట్యమండలి ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జానపద, వృత్తి కళాకారులు లక్షలాదిగా ఉన్నారని వారిని ఆదుకునేందుకు ప్రభుత్వాలు కృషి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, సామాజిక సమస్యలపై నిత్యం పనిచేస్తుందన్నారు. మహాసభల ప్రారంభ సూచికంగా ప్రజానాట్యమండలి జెండాను జిల్లా అధ్యక్షులు బచ్చల కూర రాంబాబు ఎగరవేశారు. ఈ మహాసభల సందర్భంగా గత మూడు సంవత్సరాల కాలంలో వివిధ కారణాల రీత్యా అమరులైన కళాకారులకు, ప్రజా ఉద్యమకారులకు కల అభిమానులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.

### ప్రజానాట్యమండలి నూతన జిల్లా కమిటీ ఎన్నిక.....

ప్రజానాట్యమండలి నూతన సూర్యాపేట జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బచ్చల కూర రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వేల్పుల వెంకన్న తో పాటు 11 మందితో ఆఫీస్ బేరర్స్,14 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోసూర్యాపేట డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు పిడమర్తి అశోక్ యాతాకుల ప్రవీణ్, కోదాడ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు జిల్లా పెల్లి నరేష్, నందిపాటి సతీష్, సంధ్య, నెమ్మాది మనోజ్, జె.సాయి, తుంగతుర్తి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పోలేపాక శ్రీను, బూర్గుల ప్రభాకర్,కామల్ల పరమేష్, పఠాన్ మహబూబ్ అలీ, ఎస్.కె సైదులు,మామిడి నాగ సైదులు,బత్తిని రాములు, సిరిపంగి సోమన్న, నెమ్మాది సతీష్, ఈదయ్య, డి చిరంజీవి, రాధా, ఐలమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

### సామాజిక భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలి

### హుజూర్ నగర్ , సిఐ చరమందరాజు

హుజూర్ నగర్, మార్చి16 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని చదువులోమంచి ఫలితాలు సాధించాలని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రక్షణ పరమైన అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగానే సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల పాటశాల నందు హుజూర్ నగర్ ఎస్ ఐ మోహన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు చట్టాల గురించి సత్ప్రవర్తన గురించి లక్ష్యాల గురించి వివరిస్తూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కష్టపడి చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదవాలని పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా, రోడ్డు ప్రమాదాలకు గురవకుండా విద్యార్థులు తల్లిదండ్రులను, సమాజంలో ఉన్న వ్యక్తులను చైతన్య పరచాలని కోరారు. ప్రతి ఒక్కరికి సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులకు తెలపడం వల్లనే సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్రీయ విద్యాలయం వద్ద ప్రమాదాల నివారణ కోసమే రోడ్డును మూసివేత

### – ఝరాసంగం ఎస్సై క్రాంతి పాటిల్

ఝరాసంగం మార్చ్ 16 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండలం మాచ్నూర్ గ్రామ పరిధిలో గల కేంద్రీయ విద్యాలయం వద్ద రోడ్డును మూసివేయడం జరిగిందని ఝరాసంగం ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తెలిపారు. సోమవారం కేంద్రీయ విద్యాలయం వద్ద ఝరాసంగం నుండి జహీరాబాద్ వెళ్లే రోడ్డు జంక్షన్ వద్ద రోడ్డును మూసివేసి ఝరాసంగం నుండి జహీరాబాద్ వెళ్లేవారు నిమ్జ్ రోడ్డు నుండి కృష్ణాపూర్ వైపు వెళ్లి యూటర్న్ తీసుకొని పోవాలని వారు అన్నారు. ఝరాసంగం వెళ్లేవారు బర్దిపూర్ వైపు వెళ్లి యూటర్న్ తీసుకుని వెళ్ళవలసి ఉంటుందని ఆయన వివరించారు. ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని ఉద్దేశంతోనే ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి ప్రజలందరూ సహకరించాలన్నారు ఎందుకంటే నిమ్జ్ రోడ్డు జంక్షన్ వద్ద ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నందు వలన ప్రమాదాలు నివారించేందుకు ఈ చర్యను తీసుకున్నట్లు తెలిపారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

### లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై సమీక్ష.



సిరిసిల్ల, మార్చి 16 ( వాయిస్ టుడే) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కా గా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారుల తో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళి లో భాగంగా జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మహిళా సంఘాల భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. తమ పరిధి లోని అన్ని అంశాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు సమావేశం లో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు పాల్గొన్నారు.



## ప్రజావాణి కి 142 దరఖాస్తులు

### అర్జీలు స్వీకరించిన; జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల, మార్చి 16 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 142 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 56, డీఆర్డీఓకు -- 20, జిల్లా పంచాయతీ కార్యాలయం 14, గృహ నిర్మాణ శాఖకు 13, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 7, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారి, జిల్లా వైద్యాధికారి, మైనింగ్ శాఖ అధికారి, ఎక్సైజ్ అధికారి, సెస్ ఎండీకి రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర ఆలయం, ఈఈ ఆర్ అండ్ బీ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సబ్ రిజిస్టర్ ఆఫ్ సిరిసిల్ల, ఎస్పీ కార్యాలయం కు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాల కు పంపించారు. ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు ఆయా శాఖల తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

తొర్రూరు, మార్చి 16 వాయిస్ టుడే : సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, రోడ్డు భద్రతలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని తొర్రూరు సిఐ గణేష్ అన్నారు. మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఎంజెపి బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) క్యాంపులో భాగంగా 5వ రోజు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాలు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావదన్నారు.అనంతరం వైద్యాధికారి డాక్టర్ నందన దేవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎస్సై ఉపేందర్, నాంచారి మడూరు సర్పంచ్ బంగారు రమేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ హరి ప్రసాద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ రేవ్యా నాయక్, అధ్యాపకులు,వలంటీర్లు పాల్గొన్నారు.

## గంగాపూర్ గ్రామంలో రేషన్ షాపు లేక ప్రజలు ఇబ్బందులు వెంటనే ఏర్పాటు చేయాలని గ్రామస్థుల డిమాండ్

ఝరాసంగం మార్చ్ 16 (వాయిస్ టుడే) : ఝూరసంఘం మండల పరిధిలోని గంగాపూర్ గ్రామం కొత్త పంచాయతీగా ఏర్పడి కొన్ని సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో ప్రజలు రేషన్ బియ్యం కోసం సమీపంలోని టేకూర్, ధర్మపూర్ వంటి గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు రేషన్ తెచ్చుకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లడం చాలా కష్టంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా రేషను కోసం ప్రయాణం చేయాల్సి రావడం వల్ల సమయం, ఖర్చు, శ్రమ పెరుగుతున్నాయని వారు తెలిపారు. గంగాపూర్ గ్రామంలో రేషన్ షాపును వెంటనే ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వాన్ని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## బ్రాహ్మణ గూడా గ్రామంలో ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు లింగం గౌడ్

నర్సాపూర్ (వాయిస్ టుడే): హత్నూర మండల పరిధిలోని బ్రాహ్మణగూడ గ్రామంలో సోమవారం నాడు బిఆర్ఎస్ నాయకులు లింగం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పవిత్ర రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లింగం గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు లింగం గౌడ్ మాట్లాడుతూ ఈ పవిత్రమైన రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి సంతోషం ఆరోగ్యం మరియు అభివృద్ధిని తీసుకురావాలని ఈ పవిత్రమైన రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్

ఝరాసంగం మార్చ్ 16 (వాయిస్ టుడే) : కోహిర్ పట్టణంలోని భరత్ ఫంక్షన్ హాల్‌లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కోహిర్ పట్టణ మరియు మండల ముస్లిం ప్రజలందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి గారు ప్రత్యఖంగా నిరుపేద మైనారిటీ ముస్లిం ప్రజలందరికీ అందిస్తున్న ఈద్?ఖ?తోఫా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోహిర్ మునిసిపల్ ఛైర్మెన్ అశోక్ కుమార్ ,వైస్ చైర్మన్ హన్నన్ జావీద్ ,పట్టణ అధ్యక్షులు శంషీర్ అలీ, మాజీ ఎంపీపీ షౌకత్ అలీ ,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ , వార్డు కౌన్సలర్స్ వివిధ గ్రామాల సర్పంచులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

### మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

### వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు

హుజూర్ నగర్, మార్చి16 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ మున్సిపాలిటీ ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ఉంచుతామని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ,వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావులు అన్నారు. సోమవారం పట్టణంలోని పూసల కమ్యూనిటీ హాల్లో 27 వ వార్డు ప్రజలు నూతనంగా ఎన్నికైన చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, 17 వార్డ్ కౌన్సిలర్ బెల్లంకొండ సంధ్యా అమర్, 26 వార్డ్ కౌన్సిలర్ బెల్లంకొండ లలిత శ్రీనివాసులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపాలిటీ పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ యశోద, బెల్లంకొండ రమేష్, నాగరాణి, బెల్లంకొండ ఎల్లయ్య , యరగాని సురేష్, హిమబిందు ,మట్టమ్మ, ఉపేందర్ ,ఉమా,చెన్నూరి శ్రీను ,పద్మ,వెంకటమ్మ,చంద్రారెడ్డి గోవిందమ్మ, వెంకటేశ్వర్లు, సుబ్బారావు,వెంకన్న ,బిక్షపతి ,నాగరాజు, వీరయ్య ,సరిత, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



కోనరావుపేట, మార్చి 16 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన జోగు తరుణ్ తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు తక్షణమే స్పందించారు.నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడం తో పాటు ప్రభుత్వం నుండి 4 లక్షల 50 వేల రూపాయల విలువ గల నాజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడం తో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల(ఎస్-ఎస్ఏ) సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కలెక్టరేట్ ఎదుట టీఎస్ యుటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**




సిరిసిల్ల, మార్చి 16 (వాయిస్ టుడే) కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్రశిక్షా ఉద్యోగుల సమస్య ల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తాత్సార వైఖరి కి నిరసన గా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యం లో మూడు దశలవారీ పోరాటం లో భాగంగా సోమవారం రోజు రెండవ దశ పోరాటం లో జిల్లా కలెక్టరేట్ ముందు కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల(ఎస్ఎస్ఏ) ఉద్యోగులు టీఎస్ యుటీఎఫ్ నాయకుల తో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేందర్ రావు, జంగిటి రాజు లు మాట్లాడుతూ.. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె కాలానికి వేతనం వెంటనే చెల్లించి , ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, హెల్త్ కార్డ్ లు జారీ చేసి ఆరోగ్య భద్రత కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగుల తో సమానంగా సిఎల్ లు వాడుకునే విధానం అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూటీఎఫ్ కోశాధికారి అంబటి రమేష్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు ఇప్పపూల దేవేందర్, ఎండి ఖయ్యూం, బుర్ర ఉపేందర్ , దేవరాజ్ శ్రీనివాస్ , నగేష్ , చందన్ కుమార్ , నరేష్, రవి కిరణ్ ధనుంజయ్, తిరుపతి రాంప్రసాద్ లక్ష్మీపతి, సంతోషి, చైతన్య , మంగ జ్యోతి జయంతి , సుజాత ,ఎండి సలీం , రమేష్ పాల్గొన్నారు.



## వేములవాడలో శ్రీ రామ నవమి పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, మార్చి 16 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యం లో నిర్వహించ నున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, ఆహ్వాన పత్రికను సోమవారం రోజు శ్రీ భీమేశ్వర స్వామి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో ఎల్. రమాదేవి భక్తుల సమక్షంలో విడుదల చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## ముదిరాజులు, బెస్త ,చేపల విక్రయదారులకు ప్రయోజనకరంగా కేంద్ర ప్రభుత్వ పథకం

**సిఎస్సివిఎల్ఈ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేముల అనిల్ కుమార్**

కరీంనగర్, మార్చి 16(వాయిస్ టుడే): మత్స్యకారులకు,ఆక్వా రైతులకు ప్రధాన మంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన కింద తక్కువ వడ్డీకే బ్యాంక్ లోన్ లు,ఇన్సూరెన్స్, సబ్సిడీలు,శిక్షణ వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు సిఎస్సివిఎల్ఈ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేముల అనిల్ కుమార్ తెలిపారు మల్కాపూర్ లోని సిఎస్సి సెంటర్ లో మత్యకారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎఫ్డిపి డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా నేరుగా చేపల క్రయ విక్రయాలు బహిరంగ మార్కెట్ లో రిజిస్ట్రేషన్,ఇ-వేలం,మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు.దీని ద్వారా చేపలు పట్టడం,విక్రయించే ముదిరాజులు,బెస్త రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి వారి వ్యాపారాన్ని మరింత అభివృద్ధి పరుచుకోవడానికి ఎంతో దోదపడుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న మత్యకారులు దగ్గరలోని సిఎస్సి సెంటర్ లో తమ పేర్లను నమోదు చేసుకుని ధ్రువీకరణ పత్రాలను పొందాలని సూచించారు. మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపే ఇట్టి పథకాన్ని తీసుకువచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేసింది

**6 గ్యారంటీలను అమలు చాతకాకపోతే కాంగ్రెస్ సర్కార్ గద్దె దిగాలి**

**బీజేపీ మండల అధ్యక్షులు కుంట తిరుపతి**



కరీంనగర్,మార్చి 16(వాయిస్ టుడే): అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని,కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీల గారడి ప్రజలందరికీ అర్థమైందని,6 గ్యారంటీలు పెద్ద బోగస్ అని బిజెపి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి ఘాటుగా విమర్శించారు.బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బిజెపి కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా మండిపడ్డారు.రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు.ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సును కల్పించి మహిళలకు ప్రతి నెల రూ.2500, రూ.500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు.రైతు భరోసాకు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.రైతు కూలీల రైతు భరోసాకు మంగళం పాడిందన్నారు.ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో రూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండా పోయిందన్నారు.చేయూత పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయిచ్చిందని, పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు.రూ.4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు.ఇందిరమ్మ ఇండ్లు,ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం,తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు.గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందని ఆయన మండిపడ్డారు.ఆరు గ్యారంటీలు చేతకాకపోతే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కోమటిరెడ్డి అంజన్ కుమార్, నునుగొండ మానస ప్రవీణ్,ఉప సర్పంచ్లు ఆరె నరేష్ గౌడ్,కట్ల వెంకటేష్,బిజెపి నాయకులు గుంజేటి శివకుమార్,కెశీచ శేఖర్,సోమిరెడ్డి సత్యనారాయణరెడ్డి,జవ్వాజి రమేష్, వేముల అనిల్ కుమార్,సోమినేని కర్ణాకర్,పోర్తి అనిల్,కోప్పుల హరిప్రసాద్,ప్రదీప్,సురేష్,రవి,వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోస్టర్ ఆవిష్కరణ

**ఐడీఓసీలో ఆవిష్కరించిన కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా,మార్చి 16 (వాయిస్ టుడే): అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో వివిధ కోర్సుల తో రూపొందించిన పోస్టర్ల ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఎస్ సీ, బీ కాం, బీఏ తదితర కోర్సుల వివరాలతో సిద్ధం చేసిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. త్వరలో దోస్త్ వెబ్ సైట్ ద్వారా అడ్మిషన్లు పొందాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోర్సులు, సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, అడ్మిషన్ ఇంచార్జి జి శ్రీధర్ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రసాద్, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ శోభారాణి, డాక్టర్ కృష్ణ ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్, డాక్టర్ కే శారద అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, డాక్టర్ కే వై కరుణ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, ఆఫీస్ ఇంచార్జి గోపికృష్ణ, రమేష్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు అరెస్ట్ అయిన టీచర్లను విడిపించిన సిడిపిఓ, సూపర్వైజర్

ఎల్లారెడ్డిపేట, మార్చి 16 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లా రెడ్డి పేట మండల కేంద్రం లోని అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి నేడు హైదరాబాదు లోని అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న టీచర్ల ముందస్తు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే, ఇట్టి విషయాన్ని తెలుసు కున్న సిడిపిఓ గుర్రం ఉమారాణి, ఎల్లారెడ్డిపేట సెక్టార్ సూపర్వైజర్ జి.అనూష ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తో మాట్లాడి హుటాహుటిన పోలీస్ స్టేషన్ చేరుకొని అంగన్వాడి టీచర్ల ను అధికారుల పూచికత్తు తో విడిపించి తీసుకెళ్లారు.

## ఫైళ్లలో లోపాలు దాచేందుకు లంచం

**అధికారిని అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు రిమాండుకు తరలింపు**



కరీంనగర్,మార్చి 16(వాయిస్ టుడే): కరీంనగర్‌లోని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్స్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎగల మధుసూదన్ (50) ను లంచం తీసుకున్న కేసులో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.ఏసీబీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం,ఫైళ్ల పరిశీలన మరియు ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న దస్త్రాల్లో ఉన్న లోపాలను దాచిపెట్టి సరిచేయడానికి ఉద్యోగులు, కాంట్రాక్టర్ల నుంచి యూపీఐ ద్వారా లంచాలు డిమాండ్ చేసి స్వీకరించినట్లు అధికారులు గుర్తించారు.భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో బెన్‌మీ పేరుతో ఉన్న ఖాతా ద్వారా 15-09-2022 నుంచి 20-09-2023 మధ్య రూ.14,77,003 మేర అక్రమంగా లంచం స్వీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.ఈ మేరకు ఎగల మధుసూదన్‌ను అదుపులోకి తీసుకుని కరీంనగర్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.కేసు పై దర్యాప్తు కొనసాగుతోంది.

## కాంగ్రెస్ 6గ్యారెంటీలు అన్ గ్యారెంటీగా మారాయి

**కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలతో ప్రజానీకాన్ని మోసం చేసింది**

**రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



తిమ్మాపూర్,మార్చి16(వాయిస్ టుడే): గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని,ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి నిలువునా మోసం చేసిందని,కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలు ఆన్ గ్యారంటీగా మారాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ఘాటుగా విమర్శించారు.బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయిన 6 గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో ఉందన్నారు.నాడు అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి నేడు ఇచ్చిన వాగ్దానాలు,హామీలపై దాటవేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు.ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సు ను కల్పించి మహిళలకు ప్రతి నెల రూ. 2500 , రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను ఎగ్గొట్టిందన్నారు' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు. రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.రైతు కూలీల రైతు భరోసాకు మంగళం పాడిందన్నారు.ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో రూ.15 వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నేషనల్ స్కూల్స్ ల ఏర్పాటు పత్తా లేకుండాపోయిందన్నారు.చేయూత పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని,పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు.

రూ.4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు,ఇడ్ల స్థలం ఉన్నవారికి 5 లక్షల ఆర్థిక సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు.గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు.ఆరు గ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా 6 గారంటీలను సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.6 గ్యారంటీల అమలు కోసం బీజేపీ ప్రజలకు అండగా నిలుస్తుందని, ఎలాంటి పోరాటానికైనాసిద్ధంగా ఉంటుందని చెప్పారు.ఆరు గ్యారెంటీల అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతం శ్రీనివాస్, బూట్ల శ్రీనివాస్,కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణ్,పాశం రాఘవరెడ్డి, బోనాల మోహన్,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎలుక పెల్లి స్వామి,మండల జనరల్ సెక్రెటరీ గొట్టుముక్కల తిరుపతిరెడ్డి.సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు,పబ్బ తిరుపతి,సత్తయ్య కుమార్,హరిక్రిష్ణ, కమెరా వెంకటేష్ ,అజయ్,ఈశ్వర చారి,జాడి రాజు,రాఘవ రెడ్డి, అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సమీక్ష

**పేదల సొంతింటి కల సాకారం కావాలి.. అధికారులకు పుల్కం రాజు ఆదేశాలు**

**త్వరితగతిన ఇందిరమ్మ గృహాల పూర్తి:**

**వేములవాడ మున్సిపల్ కార్యాలయం లో అధికారులతో భేటీ**

వేములవాడ, మార్చి 16 (వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కార్యాలయం లో ఇందిరమ్మ గృహాల పురోగతి పై సోమవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మరియు కమిషనర్ సంపత్ కుమార్ వార్డు అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా చైర్మన్ మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.?ఒక గూడు అనేది పేద కుటుంబానికి ఇచ్చే అతిపెద్ద సామాజిక భరోసా అని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే నిధులు సకాలంలో అందేలా చూడాలని, నిర్మాణ దశల్లో వారికి అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తూ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందేలా చూడటమే మన లక్ష్యమని పుల్కం రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడి.. ట్రంప్ ఆగడాలపై స్పందించాలి

## దేశంలో గ్యాస్ కొరతకు బీజేపీ ప్రభుత్వం వైఫల్యమే కారణం.

## హిట్లర్‌కు పట్టిన గతే ట్రంప్‌కు పట్టక తప్పదు

### సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి




కరీంనగర్,మార్చి 16(వాయిస్ టుడే): అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ పై,చమురు సంస్థలపై బాంబుల దాడులు చేస్తున్నాడని,ట్రంప్ హిట్లర్ ను తలదన్నేలాగ ఒక నియంతలా వ్యవహరిస్తున్నాడని ట్రంప్ కు హిట్లర్ కు పట్టిన గతే పట్టక తప్పదని, అమెరికా,ఇజ్రాయిల్ ఒక్కటై ఇరాక్ పై చేస్తున్న దాడుల వల్ల మన దేశ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,దేశ ప్రధాని నరేంద్ర మోడీ ట్రంప్ ఆగడాలపై మౌనం వీడి స్పందించాలని,సిపిఐ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా యుద్ధం,దేశంలో గ్యాస్ కొరతకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గీతా భవన్ చౌరస్తాలో సిపిఐ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ ల కొరతతో రాబోయే రోజుల్లో మళ్లీ కట్టెల పొయ్యిలే దిక్కని సూచిస్తూ కట్టెల పొయ్యిని అంటించి, గ్యాస్ సిలిండర్ లను ఎత్తుకొని నిరసన వ్యక్తం చేశారు.ట్రంప్ యుద్ధోన్మాదానికి,దేశంలో గ్యాస్ కొరతకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండవ సారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక ప్రపంచ దేశాలపై తన ఆదిపత్యాన్ని చలాయించాలని చూస్తున్నాడని,తానే రాజు, మహారాజులాగ వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఇరాన్ లోని చమురు నిక్షేపాలపై క్షిపణులతో దాడులు చేస్తూ అయిల్ కొరతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు.ట్రంప్ ప్రపంచ నియంత హిట్లర్ లా వ్యవహరిస్తూ, కలియుగ రావణసురునిలా తయారయ్యాడని విమర్శించారు. ట్రంప్ ఆగడాలు తగ్గించుకోవాలని, స్వంత దేశంలో కూడాతిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరించారు. ఇంత జరుగుతున్నా మనదేశ ప్రధాని నరేంద్ర మోడీ మౌనంగా ఉండటం సరికాదని,ట్రంప్ విధానాలపై స్పందించాలన్నారు. యుద్ధం కారణంగా గ్యాస్ దొరకని స్థితి నెలకొందని,గృహావసరాలకు 45 రోజులకు గాని సిలిండర్ రావడం లేదని,వాణిజ్య అవసరాలకు సిలిండర్ లు దొరకక కట్టెల పొయ్యిలు తప్ప వేరే మార్గం లేకుండా పోయిందన్నారు. హోటళ్లు ఇతర వాణిజ్య వ్యాపార వర్గాలకు పూర్తిగా సిలిండర్లు దొరకని పరిస్థితి ఏర్పడిందని,ట్రంప్ యుద్ధోన్మాదంతో ప్రపంచం తిరోగమణ స్థితిలోకి వెళుతుందని,ఇప్పటికైనా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ పై యుద్ధం నిలిపివేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, న్యాలపట్ల రాజు,కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,బీర్ల పద్మ,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,మచ్చ రమేష్,కొట్టే అంజలి,తెరాల సత్యనారాయణ, సిపిఐ నగర నాయకులు గామినేనీ సత్యం,భారతి,కూన రవి,నగునూరి రమేష్,బాకం ఆంజనేయులు, చెంచలమురళి,ఆవునూరి రమేష్, బాపురెడ్డి,విష్ణు,రజిత,స్వప్న, సుజాత,రవళి పాల్గొన్నారు.



## వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

### ఎమ్మెల్యే నాయిని,విష్ణు వర్దన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు

కాజీపేట,వాయిస్ టుడే కొన్ని నెలల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా కాజీపేట పట్టణంలోని 47 డివిజన్ బూడిదిగడ్డ ప్రాంతంలో వరదల్లో చిక్కుకొని ఇబ్బందులు పడిన స్థానికులకు వరద బాధితుల సహాయార్థం మూడవ దశలో భాగ సోమవారం ఉదయం 50 మంది బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందించారు. కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా ఇళ్లల్లోకి వరద నీరు చేరి ఇబ్బందులు పడి ఇప్పుడిప్పుడే కోరుకుంటున్న ప్రజలకు యువ నేత విష్ణువర్ధన్ రెడ్డి నిత్యావసర సరుకులను అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత పది ఏళ్లుగా భారీ వర్షాలతో వరదలతో కొట్టుమిట్టాడుతున్న మమ్మల్ని ఈ ఒక్క నాయకుడు వచ్చి పరామర్శించలేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి మా కుటుంబంలో సభ్యుడిగా ఉంటూ మా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చి 24 గంటలు గడవకముందే నిత్యావసర సరుకులు పంపించి మాకు అండగా ఉన్నారని తెలిపారు మాలాంటి నిరుపేదల పక్షాన ఉండి మా సమస్యల పట్ల స్పందించిన విష్ణువర్ధన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరి మనోహర్,ఇప్ప శ్రీకాంత్,సిరిల్ లారెన్స్,దొంగల కుమార్ యాదవ్,కాలేశ్వరం వంశీ, స్థానికులు దేవయ్య,మేకల మల్లికార్జున్,పిల్లి క్రిస్టఫర్,రషీద్, రాజు కుమార్ రమేష్ లక్ష్మి కళావతి నరసమ్మ విజయ పాల్గొన్నారు.

## సమాజానికి అందించే సేవలలో అత్యున్నతమైనది రక్తదానం

### జిల్లా అడ్మినిస్ట్రేషన్ ట్రెజరరీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### రక్తదానం చేసి ప్రాణదాతలు కండి..

### ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి: జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్ పాయ్



హనుమకొండ,వాయిస్ టుడే: సమాజానికి అందించే అత్యున్నత సేవలలో రక్తదానం ఒకటని,ఒక యూనిట్ రక్తం అనేక అమూల్యమైన ప్రాణాలను కాపాడగలదు అని హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్ పాయ్ పేర్కొన్నారు. తలసేమియా బాధితులను కాపాడేందుకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా శాఖ కార్యాల ప్రాంగణంలో సోమవారం జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చాహత్ బాజ్ పాయ్ రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఈ గొప్ప సేవా కార్యక్రమమైన రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన జిల్లా పరిపాలనకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తునానన్నారు. ప్రత్యేకంగా వేసవి కాలంలో రక్త బ్యాంకుల్లో రక్తం కొరత ఎక్కువగా ఉంటుందని, అదే సమయంలో అనేక మంది రోగులు నిరంతరం రక్తంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఆరోగ్యంగా జీవించడానికి తరచూ రక్త మార్పిడి అవసరం అవుతుందని,వారికి రక్తం అనేది కేవలం అవసరం మాత్రమే కాదు..అది నిజంగా వారి ప్రాణాధారం అని కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం మరియు అవసరమైన వారికి సమయానికి రక్తం అందేలా చూడడంలో ఎంతో ముఖ్యమైన మరియు ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తోందని,రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవ నిజంగా మానవతా సేవగా నిలుస్తోందన్నారు. అందువల్ల యువత,సేవా సంస్థలు మరియు ఎన్‌జీవోలు ముఖ్యంగా వేసవి కాలంలో నియమితంగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని నేను హృదయపూర్వకంగా కోరుతున్నానని తెలిపారు. సమాజంలో మంచి మార్పు తీసుకురాగల శక్తి,ఉత్సాహం మరియు దయ యువతలో ఉన్నాయన్నారు. రక్తదానం పూర్తిగా సురక్షితమైనది, సులభమైనదని..మనం ఎవరో ఒకరి ప్రాణాన్ని కాపాడుతున్నామనే ఆనందంఅపారమైన తృప్తిని ఇస్తుంది కాబట్టి మనమంతా కలిసి రక్తదానంపై అవగాహన పెంచుతూ ఎక్కువ మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసేలా ప్రోత్సహిద్దామని కలెక్టర్ తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరం లోహనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి,రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి.శ్రీనివాస్ రావు,జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్,బిళ్ళ రమణారెడ్డి,జిల్లా ఖజానా శాఖ అధికారి అకవారం శ్రీనివాస్ కుమార్,టిఎన్జీఓ ప్రెసిడెంట్ ఆకుల రాజేందర్,టిజిఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు,ఉద్యోగ సంఘ నేతలు బైరి సోమయ్య,డాక్టర్ ప్రవీణ్,రామకృష్ణ,శ్రీనివాస్ రెడ్డి,కోలా రాజేష్ కుమార్,మాధవ రెడ్డి,లక్ష్మి ప్రసాద్,విజయలక్ష్మి,కిరణ్,శ్యామ్ సుందర్,ఫణికల రాజేష్,ఎమ్మార్వోలు బావు సింగ్,జగన్ మోహన్ రెడ్డి,ఖజానా శాఖ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి,అన్వర్,చంద్ర శేఖర్,దయాకర్,ప్రసాద్,ఉదయ్ భాస్కర్ మరియు ఉద్యోగ సంఘాలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం శిబిరం దిగ్విజయం చేశారు.

# ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయిల్ బాంబుదాడులను ఖండించాలి

### పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని డిమాండ్

### చిగురుమామిడి సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో సిలిండర్లతో ధర్నా, రాస్తారోకో

### పోలీసుల జోక్యంతో ఆందోళన విరమణ



చిగురుమామిడి, మార్చి 16 (వాయిస్ టుడే): ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు జరుపుతున్న బాంబుదాడులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ఖండించాలని, ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం వీడి స్పష్టమైన వైఖరి ప్రకటించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా పెరుగుతున్న వంటగ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలని, గ్యాస్ సరఫరాలో కృత్రిమ కొరతను నివారించాలని కోరుతూ సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో సోమవారం భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అందే స్వామి, సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో ధర్నా నిర్వహించి అనంతరం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరుగుతున్నాయని, దాని ప్రభావం దేశీయ మార్కెట్‌పై పడుతూ సామాన్య ప్రజలపై తీవ్ర భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేపడుతున్న బాంబుదాడులను ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొల్పే దిశగా భారత ప్రభుత్వం చురుకైన పాత్ర పోషించాలని వారు సూచించారు. యుద్ధ వాతావరణాన్ని కారణంగా చూపుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తులు, వంటగ్యాస్ ధరలను నిరంతరం పెంచడం వల్ల సామాన్య ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని విమర్శించారు. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ల ధరలు అమాంతం పెరగడంతో పాటు సరఫరాలో కూడా కొరత నెలకొనడం వల్ల గృహిణులు, చిన్న హోటళ్లు, హాస్టళ్ల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ గ్యాస్ గోదాముల వద్ద ప్రజలు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వంటగ్యాస్ సిలిండర్ల ధరలను పాత ధరలకే అందుబాటులోకి తేవాలని, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ క్రమంలో సీపీఐ నాయకులు చేపట్టిన రాస్తారోకో కారణంగా రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. విషయం తెలిసిన వెంటనే ఎస్సై పృథ్విధర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని సీపీఐ నాయకులతో చర్చలు జరిపి రాస్తారోకోను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, నాయకులు గూడెం లక్ష్మి, అందే చిన్నస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మావురపు రాజు, గందె కొమురయ్య, కయ్యం తిరుపతి, ఉస్మాన్ పాషా, అనుమోజు జనార్దన్, నేరెళ్ల మొండయ్య, కోతి కనుకయ్య, చందబోయిన కనుకయ్య, మ్యాదరి పోచయ్య, వంగ మల్లయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్,మార్చి 16(వాయిస్ టుడే): బొమ్మకల్ లోని ఏబీసీ సెంటర్ ను సందర్శించి పనులను త్వరగా పూర్తి చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్,22వ డివిజన్ కార్పొరేటర్ రమణారెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవతో అభివృద్ధిలో మరో ముందడుగు

### నీలోజిపల్లిలో వీధులకు రోడ్డు నెంబర్లు -- నూతన బోర్డుల ఏర్పాటు

బోయినపల్లి మార్చి 16 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ నేతృత్వంలో, పాలకవర్గ సభ్యుల సమక్షంలో గ్రామంలోని వీధులకు రోడ్డు నెంబర్లను ఏర్పాటు చేసి నూతన బోర్డులను ఏర్పాటు చేశారు. గ్రామంలోని వీధులన్నీ దాదాపు ఒకే విధంగా ఉండటంతో గ్రామానికి కొత్తగా వచ్చే వ్యక్తులు అడ్రస్ గుర్తించడంలో అయోమయానికి గురవుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టారు. సర్పంచ్ ప్రత్యేక చొరవతో గ్రామంలోని ప్రతి వీధికి రోడ్డు నెంబర్లు కేటాయించి బోర్డులను ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు గత కొన్నాళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, గ్రామానికి వచ్చే ప్రజలు, అధికారులు, అత్యవసర సేవల సిబ్బంది వీధులను సులభంగా గుర్తించేందుకు ఈ బోర్డులు ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌళిక సదుపాయాలను అందించడంలో పాలకవర్గం ఎప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో కూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్,మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, వార్డు సభ్యులు కొంకటి కమలాకర్, కుడుకల శ్రీకాంత్, ఉమ్మారెడ్డి అనిల్ రెడ్డి, ఆవుల మల్లయ్య, ఎర్ర నాగరాజు, కొనుకటి చంద్రయ్య,ఎర్ర శ్రీకాంత్, కొనుకటి మహేందర్, కదుదుల నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాలి: ఎబివిపి కరీంనగర్ శాఖ

కరీంనగర్,మార్చి 16(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ ప్రణాళిక రూపొందించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎబివిపి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు మల్యాల రాకేష్, పూసాల విష్ణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ విద్యారంగానే విస్మరిస్తూ వస్తూనే ఉంది.ప్రభుత్వాలు మారుతున్న విధానాలు మారలేవు ముఖ్యమంత్రి మారుతున్న విద్యార్థుల జీవితాలు మారట్లేదు అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల గడిచాయి అయినప్పటికీ విద్యారంగంలో ఉన్న సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదు పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేని కారణంగా పేద బడుగు బలహీన విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆరోపించారు.జూనియర్ కళాశాలలో,డిగ్రీ కళాశాలలో బోధన బోధనేతర సిబ్బంది లేని కారణంగా విద్యార్థులు నాణ్యమైన విద్యకు నోచుకోలేక మధ్యంతరాన చదువులు మానుకొని కూలీలుగా మారే దుస్థితికి ప్రభుత్వమే దిగజార్చిందని ఎద్దేవ చేశారు.విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను త్వరితగతిన చేయకపోగా విద్యార్థుల ఆశయాలపై నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తుంది. యూనివర్సిటీలలో బోధన బోధనేతర సిబ్బంది లేని కారణంగా తగినన్ని ల్యాబ్ సౌకర్యాలు,కంప్యూటర్లు హాస్టల్ వసతి,కొత్త కోర్సులు, వృత్తిరీత్యా కోర్సులు లేని కారణంగా విద్యార్థులు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ఉన్న కారణంగా చదువులు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి పేద విద్యార్థుల జీవితాలను బాగు చేసే విధంగా విద్యారంగాన్ని మెరుగుపరిచి మౌలిక వసతులను హాస్టల్లో నాణ్యమైన భోజనాన్ని హాస్టళ్లకు పక్కా భవనాలను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని 2026-27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్లో విద్యారంగానికి 15శాతం నిధులను కేటాయించాలని విద్యారంగానికి పెద్దపీట వేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని,లేని పక్షంలో అసెంబ్లీ నడవకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగ్,జిల్లా కన్వీనర్లు అశ్విని,నిత్య శ్రీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి,జోనల్ ఇంచార్జ్ లు ఆకాష్ ప్రశాంత్ జిల్లా ఇంచార్జ్ నాగరాజు పాల్గొన్నారు.

## డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో యువత ముందుండాలి

### మాజీ ఎమ్మెల్యే ట్రినిటీ విద్యాసంస్థల చైర్మెన్ దాసరి మనోహర్ రెడ్డి




కరీంనగర్,మార్చి 16(వాయిస్ టుడే): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్,గంజాయి మరియు ఇతర చెడు వ్యసనాలపై అవగాహన కల్పించేందుకు ప్రచురించిన కరపత్రాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత,విద్యార్థులు డ్రగ్స్ మరియు గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. నేటి సమాజంలో డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.చదువుకునే వయస్సులో విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా తమ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి యువతను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.డ్రగ్స్,గంజాయి వంటి సమస్యలపై అవగాహన కల్పించేందుకు జిల్లా కమిటీ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు,యువతలో చైతన్యం తీసుకువచ్చి సమాజాన్ని చెడు వ్యసనాల నుండి కాపాడడంలో సహాయపడతాయని అన్నారు. డివైఎస్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ యువతలో చైతన్యం కల్పించేందుకు జిల్లాలో పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు,కరపత్రాల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకుని దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ సహాయ కార్యదర్శి అరవింద్.అశోక్ నాయకులు,ప్రకాష్, నవీన్ ,మహేష్ పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**